మన సమగ్ర
RNI NO:TGTEL/25/A5443

# ప్రజావాణి

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 24.04.2026 | సంపుటి : 01 | సంచిక : 108 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 24.04.2026 | Volume : 01 | Issue :108 | Pages : 12 | Cost : 2/- |










కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు

కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరి చర్యలు

సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం

మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు

వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు

సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం

వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ మిగతా2లో...

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం

ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం

నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**కోల్‌కతా,ఏప్రిల్ 23 :** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో మిగతా2లో...




# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు

వాహనాలు ఢీకొనడంతో మంటలు

చెలరేగి 11మంది సజీవ దహనం

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ

పార్టీ సంస్థాగత నిర్మాణపైనా చర్చ

నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన




# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**గజ్వేల్,ఏప్రిల్ 23 :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ మిగతా2లో...

# పోలింగ్ ప్రశాంతం

● తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ ● బెంగాల్‌లో ఘర్షణలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తం ● ఓటేసిన సినీతారలు, ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :** తమిళనాడు, పశ్చిమ బెంగాల్(తొలివిడత) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. గతంతో పోల్చితే పశ్చిమబెంగాల్‌లో 91.35 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదైంది. చెన్నైలో 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్టు మిగతా2లో...

# హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు






# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం

ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం మిగతా2లో...


# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మిగతా2లో...



# వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** విశ్వవిద్యాల యాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. గురువారం లోక్‌భవన్‌లో వర్సిటీల వీసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ప్రభుత్వం కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్ర మాలపై దృష్టిసారించాలని తెలిపారు.ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, మిగతా2లో...

# ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



శుక్రవారం ,
ఏప్రిల్ 24 , 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటు దారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామినిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయా లి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామినిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. పీఏసీఎస్ ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని తెలిపారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు,





మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్‌కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్వేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,ఏప్రిల్ 23 :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. అప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.తమిళనాడులో 234 స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుటుంబసభ్యులతో వచ్చి ఓటు వేశారు. సినీతారలు, ప్రముఖ రాజకీయ నాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్, టీవీకే అధినేత విజరు తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. **పశ్చిమబెంగాల్‌లో అక్కడక్కడ ఉద్రిక్తతలు** పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తత, అశాంతి నెలకొన్నట్టు వార్తలు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలకు, ఏయూజేపీ వ్యవస్థాపకుడు హుమాయున్ కబీర్‌కు మధ్య ఘర్షణ జరిగింది.సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్య కర్తల మధ్య వేర్వేరు ఘర్ష ణలు జరిగినట్టు సమా చారం. కుమార్ గంజ్‌లో తన పోలింగ్ ఏజెంట్లను పలు బూత్‌ల నుంచి తొల గించారని బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్ ఆరోపిం చారు.తనపై దాడి జరిగిం దనీ ఆయన పేర్కొన్నారు.

# హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**అమరావతి,ఏప్రిల్ 23 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

# ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందిం చారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిప డ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికు లతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటు న్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

(మొదటి పేజీ తరువాయి)

(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

# వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య, పరిశోధనలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఆయా వర్సిటీల వీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడకై చలో విద్యుత్ సౌదా

**● విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. -కార్మిక సంఘం సీఐటీయు.**





**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 23**పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి అర్జీ టు,ఓసిపి త్రీ కృషి భవన్ నందు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో సింగరేణి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈనెల 28న జరగబోయే చలో విద్యుత్ సౌదా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుండి సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైపోయి సింగరేణి సంస్థకు రావాల్సిన డబ్బులని రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వకపోవడం వల్ల సింగరేణి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని,ఈరోజు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని,కొత్త బొగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించకుండా ఉన్న బొగ్గు బ్లాకులను ప్రైవేట్ పెట్టుబడి దారులకు చౌకగా అప్పగింపడం వల్ల సింగరేణి సంస్థ మరింత నష్టాలలో కురుకుపోతుందని,వీటిని సరిచేసుకొని మనకు రావాల్సి నటువంటి 48 వేల కోట్ల రూపాయలకు వెంటనే సింగరేణి సంస్థకు చెల్లించాలని లేనిచో భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కార్మికులందరి సమక్షంలో గోడప్రతులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జి టు ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్,అధ్యక్షుడు బానోత్ వినయ్,వైస్ ప్రెసిడెంట్ సోమవరపు వెంకన్న,భూమయ్య,వినేష్, రాజేందర్, రాకేష్ శివ,ఓదెలు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**ప్రజావాణి ఏప్రిల్ :23 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని గుమస్తా కాలనీ 19వ వార్డులోని నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు సొంత స్థలం లేని వారికి ఇల్లా నిర్మాణం కోసం త్వరలో ప్రభుత్వము ఒక ప్రకటన చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, గడ్డమీది మహేష్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, సలీం, పిడుగు సాయిబాబా,మామిళ్ళ రమేష్, రవీందర్ గౌడ్, కోటేశ్వర్, మెహర్ బాబా గౌడ్, రాజశేఖర్, బండారి శ్రీకాంత్,బల్ల శ్రీనివాస్, పందు శ్రీకాంత్, రాహుల్ , ఉన్నారు.

# లంకమల్లారంలో ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ డార్మిటరీ ప్రారంభం

**● బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన -- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేల హాజరు**





**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 23**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం లంకమల్లారంలో గిరిజన బాలికల విద్యాభివృద్ధికి కీలకమైన అడుగు పడింది. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని అప్గ్రేడ్ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్)లో రూ.2.70 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక డార్మిటరీ భవనాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల పరిసర ప్రాంత అభివృద్ధికి మరో ముందడుగు పడింది. రూ.1 కోటి అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ డార్మిటరీ ద్వారా విద్యార్థినులకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడి వారు విద్యలో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణుగూరు ప్రాంతంలో విద్యా రంగం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పిఓ రాహుల్, విద్యాశాఖ ప్రతినిధులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 23 (ప్రజావాణి)** :లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (23.04.2026) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించ బడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామి వారికి పంచామృ తాభిషేకం, విశేషపూజలు నిర్వహించ బడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయుని గా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామి వారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినటు ్లగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజి నగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయ ఁస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు.దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామి వారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# ఐడీఓసీ పెద్దపల్లిలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొనడం
- భగీరథ మహర్షి సేవలు సమాజానికి ఆదర్శం
- మహానీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి
- ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారిక వేడుకలు నిర్వహణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 23**పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన అదనపు కలెక్టర్ డి. వేణు, భగీరథ మహర్షి సమాజ హితం కోసం చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. తన అచంచల సంకల్పంతో గంగాను భూమికి తీసుకువచ్చిన భగీరథుడు, కృషి, పట్టుదల, త్యాగాలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఆయన జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని కొనియాడారు.మహానీయుల స్ఫూర్తిని స్మరించుకుంటూ, వారి ఆలోచనలు ప్రజల్లో వ్యాప్తి చెందేలా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఏ వో బండి ప్రకాష్ నర్సయ్య శ్రీమాన్ మార్క్ లక్ష్మణ్ గాండ్ల సదయ్య జనగామ సదయ్య గాండ్ల స్వామి సదయ్య అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఇతర శాఖల అధికారులు, సంఘ ప్రతినిధులు, సిబ్బంది బి సి నాయకులు పాల్గొన్నారు.

# మణుగూరులో రెడ్డీస్ కళ్యాణ మండపానికి శంకుస్థాపన



**మన ప్రజావాణి -- పినపాక నియోజకవర్గం, ఏప్రిల్ 23:**మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్ తోగ్గుడెం రోడ్ వద్ద నిర్మించబడనున్న రెడ్డీస్ కళ్యాణ మండపానికి గురువారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయితే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. భవనం నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సమాఖ్య సభ్యులకు సూచించారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కళ్యాణ మండపం సమాజ ఐక్యతకు కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సదుపాయాలతో నిర్మించాలని సూచిస్తూ, నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, సమాఖ్య ప్రతినిధులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా మరియు యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుట్ట మధు వాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు




**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 23:**మంథని నియోజక వర్గం మంథని కాంగ్రెస్ నాయకులు ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్,మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,మాజీ పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం లు మాట్లాడుతూ...మా సీఎం రేవంత్ రెడ్డి మీద కాటారం లోపల అనుచిత వాక్యాలు చేస్తూ నిన్న కాటారంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ 20వ తారీకు రోజున నస్తురుపల్లి అనే గ్రామంలో మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని మా నియోజకవర్గానికి మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఆహ్వానిస్తూ ప్రజలకు అభివృద్ధి పదాలు అందిస్తూ మేడిగడ్డ సందర్శన చేస్తూ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది.నా ఉనికి చాటుకోవాలననే ఒక ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ని,మంత్రి శ్రీధర్ బాబుని ఏకవచనం తోని మాట్లాడుతూ తిట్టినందుకు దానిమీద మేము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కెసిఆర్ చేయబట్టే శ్రీధర్ బాబు మంత్రి అయ్యారు. అంట ఇది ఎంతవరకు నిజం అసలు తెలంగాణ ఇచ్చిందే సోనియా గాంధీ ఉమ్మడి రాష్ట్రానికి మంత్రి శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నారు.సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే నువ్వు ఎమ్మెల్యే అయ్యావు పుట్ట మధు ఇది గుర్తుంచుకో, సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే మీ మాజీ ముఖ్య మంత్రి తెలంగాణకి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారు అని గుర్తుంచుకోవాలి మా శ్రీధర్ బాబు మీరు ఉన్నప్పుడు కూడా మంత్రి ఇప్పుడు కూడా మంత్రి అని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా ప్రభుత్వానికి క్రియాశీలకంగా సలహాలు ఇస్తున్నాడు అని అన్నారు

.పేదలకు న్యాయం చేసే విధంగా మా మంత్రి శ్రీధర్ బాబు చూపులతోని నడుస్తుందని నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ మీద చెప్పడం జరిగిందని అన్నారు.అది ఓర్చుకోలేక రేపు రాబోయే రోజుల్లో శ్రీధర్ బాబుకి మంచి పేరు వస్తుందని నువ్వు మతిభ్రమించి మాట్లాడుతున్నావ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి కోనుగోలు సెంటర్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్.

**● గుడిసె ఘట్టయ్య యాదవ్.**



**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలం కన్నాలలో ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల బాగు కోసం కృషి చేస్తుందని భరోసా సన్నవరి దా న్యాన్ని మార్కెట్కు పంపించి 17 శాతం మ్యాచర్ వలన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముసుకుల సురేందర్ రెడ్డి ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి పా యిల రాజయ్య కావట్ రజిత రమేష్ రెడ్డి పాపిరెడ్డి రమణారెడ్డి సీఈవో మామిడాల అశోక్ నరేష్ హమాలి కార్మికులు రైతులు పాల్గొన్నారు

# కురుమ సంఘం భవనానికి భూమిపూజ చేసిన ప్రభుత్వ విప్...

**● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ ఆయిలయ్య మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటుందని తెలిపారు. సంఘ భవనం నిర్మాణం ద్వారా కురుమ సమాజానికి ఒక స్థిరమైన వేదిక లభిస్తుందని , సామాజిక , సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఉప యోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంఘ భవనాలు సమాజ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు సమావేశాలు , కార్యక్రమాలు నిర్వహించ డానికి సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని , ప్రతి వర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని విప్ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , కురుమ సంఘం నాయకులు , గ్రామ పెద్దలు , యువకులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో అందరూ భాగస్వాములమే

● ప్రిన్సిపాల్ మనోజ్





**ప్రజావాణి శాయంపేట :**మండలం లోని మైలారం గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాలలో ఈరోజు 2025-26 విద్యా సంవత్సరం చివరి పని దినం రోజు 23-04-2026 రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ మనోజ్ కుమార్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ నూనె దివ్య, ఏ ఏ పీ సి చైర్మన్ గడిపే సుమలత ,వార్డుసభ్యులు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో "తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల " సమావేశం నిర్వహించి విద్యార్థుల కు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి వారి ప్రగతిని తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థులలో ప్రగతికి ,వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. పిల్లలతో ఎక్కువ సమయం గడిపి ఎండలో తిరిగి వడదెబ్బకు గురికాకుండా ఇండోర్ గేమ్స్ ను ఆడించాలని సూచించడం జరిగింది. పిల్లలతో కథల పుస్తకాలు ,పూర్వ తరగతి, పై తరగతికి సంబంధించిన పుస్తకాలు చదివించాలని సూచించడం జరిగింది. కళా నైపుణ్యాలు పెంపొందించడం కోసం బొమ్మలు గీసి రంగులు వేయడం, పేపర్ క్రాఫ్ట్ ,మ్యూజిక్, డాన్స్, మ్యాజిక్, మిమిక్రీ నేర్చుకొనే ప్రయత్నం చేయాలని సూచించారు . సర్పంచ్ దివ్య మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో మన గ్రామ విద్యార్థులను అందరినీ చేర్పించాలని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమం గురించి మాట్లాడుతూ ,గ్రామస్తుల మందరం భాగ్యస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టులపై నమోదైన కేసులపై న్యాయం చెయ్యాలి

● ఎస్పీ మహేష్ గీతేకు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ వినతిపత్రం.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులపై నమోదవుతున్న కేసుల అంశంపై జిల్లా ఎస్పీ మహేష్ గీతేను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులపై కేసులు నమోదు చేసే ముందు తప్పనిసరిగా జర్నలిస్ట్ సంఘాలు, ప్రెస్ క్లబ్ బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులను సంప్రదించాలని కోరారు.అక్రమ వ్యవహారాలలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంపై ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే వృత్తిపరంగా వార్తలు రాసిన జర్నలిస్టులపై కక్షపూరితంగా కేసులు నమోదు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొంతమంది జర్నలిస్టులపై నమోదైన కేసులపై ఎస్పీ వ్యక్తిగతంగా విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. పోలీసులు--జర్నలిస్టులు పరస్పర సహకారంతో కలిసి పనిచేయాలని, సమాజ హితం కోసం ఇరు వర్గాలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. జర్నలిస్టులు కూడా నైతిక విలువలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వృత్తి ధర్మం నిర్వహించాలని తెలిపారు.కొంతమంది విలేకరులపై తప్పుడు కేసులు నమోదు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఖండిస్తూ తీర్మానం చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్, కార్యదర్శి ఆడెపు మహేందర్, బొడ్డు పరుశరాములు, సీనియర్ జర్నలిస్టులు కరుణాల భద్రాచలం, టీవీ నారాయణ, ఊరడి మల్లికార్జున్, రాచ లక్ష్మణ్, కాయితి బాలు, కాంబోజ ముత్యం, పరకాల ప్రవీణ్, మునిందర్ రెడ్డి, కాశీనాథ్, మేడి కిషన్, ప్రసాద్ రెడ్డి, సల్మాన్, కృష్ణ, నవీన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు -- కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం బహిర్గతం

● పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 23:**పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఈ తీర్పుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన తప్పుడు ప్రచారం బహిర్గతమైందని పేర్కొన్నారు.హైకోర్టు కమిషన్ నివేదిక సహజ న్యాయ సూత్రాలు, ప్రాథమిక హక్కులు మరియు ఎంక్వైరీ యాక్ట్-1952కు విరుద్ధంగా ఉందని స్పష్టంగా పేర్కొనడం ద్వారా కమిషన్ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. ఈ తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలిచిందని వ్యాఖ్యానించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష సాధింపుతోనే తప్పుడు ఆరోపణలు చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అపకీర్తి పరచాలనే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. కోర్టు తీర్పుతో ఈ ఆరోపణలు అసత్యమని తేటతెల్లమైందని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచిందని, మూడు బ్యారేజీలు, అనేక రిజర్వాయర్లు, లిఫ్ట్ వ్యవస్థలతో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం కలిగి ఉందని వివరించారు. అదేవిధంగా హైదరాబాద్‌కు త్రాగునీరు, పరిశ్రమలకు నీటి సరఫరాలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లలో ఉన్న కొన్ని సాంకేతిక లోపాలను చూపిస్తూ మొత్తం ప్రాజెక్టును తప్పుబట్టడం సరైంది కాదని, దీన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఒకవైపు "కూలేశ్వరం" అంటూ విమర్శలు చేయడం, మరోవైపు దానిని పునరుద్ధరిస్తామని చెప్పడం ప్రభుత్వ వైఖరిలో ఉన్న విరుద్ధతను చూపుతోందని విమర్శించారు.ప్రభుత్వం ఇప్పటికైనా తప్పుడు ప్రచారాన్ని మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన మరమ్మతులు చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సాగునీరు, త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.హైకోర్టు తీర్పుతో సత్యం వెలుగులోకి వచ్చిందని, ఇకపై ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు తెరపడాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఠాకూర్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం రవీందర్ సుజాత, నాయకులు వంగల తిరుపతిరెడ్డి, నునేటి సంపత్, తానిపర్తి మోహన్ రావు, సందీప్ రావు, బైరెడ్డి రాంరెడ్డి, బోయిని రాజమల్లు, సలేంద్ర రాములు, సర్పంచులు పోల్ రాజు కనకమ్మ, శ్రీనివాస్, బోయిన్ శీను, ఒజ్జ సంపత్, సుల్తానాబాద్ అధ్యక్షుడు గుణపతి, ముత్యాల రాజయ్య, మల్లారం నారాయణ, పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కిషోర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు భారతీయ జనతా పార్టీ మద్దతు.

● మంతని మండల అధ్యక్షుడు వీర బోయిన రాజేందర్.

● పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్.



**మంథని. మన ప్రజావాణి.** మంథని లో ఈరోజు ఆర్టిసి కార్మికుల సమ్మెకు మంతని భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతిస్తుందని మంతిని మండల అధ్యక్షుడు పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ లు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎలక్షన్స్ కు ముందు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పడితే అందులో భాగంగా మంథని పట్టణంలోని బస్ డిపో ఎదురుగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మంతిని బిజెపి పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఆర్టిసి కార్మికులను వారి రాజకీయం కోసం వాడుకుంటూ కార్మిక కర్షక న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించింది గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని విలినం చేస్తామని ఆర్టిసి కార్మికులకు వెన్నుదండిగా ఉండే యూనియన్లను రద్దు చేసి కార్మికుల నోరునొక్కే ప్రయత్నం చేసింది ఆర్టీసీ కార్మికుల న్యాయమైన 32 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సామల అశోక సదా నందం రాజశేఖర్ లక్ష్మణ్ కొమురయ పాల్గొన్నారు

# రానున్నది బహుజన రాజ్యమే

● ఏఐఎఫ్‌బీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 23:**పెద్దపల్లిలో రానున్నది బహుజన రాజ్యమేనని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ మెహరాజ్‌కు పార్టీ కండువా కప్పి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరూ ఏకమై బహుజన రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బహుజనులందరిని ఏకం చేసి, వారి ఆశీర్వాదంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా బరిలో నిలుస్తానని తెలిపారు. బహుజన బిడ్డనైన తనను దీవించి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మహ్మద్ మెహరాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని విమర్శించారు. అందుకే బహుజన రాజ్యం కోసం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో బహుజనులందరిని ఏకం చేసి, ఒక బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా చేసే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, గులాం ఖాజా పాషా, కుక్క కనకరాజు, బొంకూరి నరేందర్, కుక్క అశోక్, ఇరుగురాల రాజు, కుక్క శ్రీనాథ్, వడ్డేపల్లి తిరుమల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల నూతన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కమిటీ ఎన్నిక..



**చిలుకూరు ఏప్రిల్ 23:(ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీని కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల గౌరవ సలహాదారు అమరబోయిన వీరబాబు,బత్తుల శీను ఆధ్వర్యంలో చిలుకూరు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్- నూకపంగు వినోద్,వర్కింగ్ ప్రెసిడెంట్- కందుకూరు వంశీ క్రిష్ణ,వైస్ ప్రెసిడెంట్-మండవ వీరబాబు,జనరల్ సెక్రటరీ-మల్లెపంగు ఉపేందర్,జాయింట్ సెక్రెటరీ-కందుకూరి కృష్ణమూర్తి,ఆర్గనైజర్-షేక్ మీరా,కో ఆర్గనైజర్-కోల శ్రీను, కోఆర్డినేటర్-సిద్దెల రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో వికారాబాద్ బస్ డిపోను సందర్శించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్







**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 23:**టీజీఎస్ఆర్టీసీ,జేఏసీ సమ్మె పిలుపునిచ్చిన నేపథ్యంలో,వికారాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి,బస్సుల రాకపోకలు మరియు డిపో వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.?అనంతరం ఎస్పీ మాట్లాడుతూ,సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవర్లు మరియు ఇతర సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,వారికి పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.ప్రజా రవాణా వ్యవస్థకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేసినా,లేదా ప్రభుత్వ ఆస్తులైన బస్సులకు నష్టం కలిగించినా సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు.చట్టాన్ని అతిక్రమించి ఆందోళనలకు దిగేవారిపై,విధులను అడ్డుకొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు.జిల్లా లోని మూడు డిపోలలో పరిస్థితి శాంతియుతంగా కొనసాగుతోంది,విల్లింగ్ ఉన్న డ్రైవర్లు విధులకు హాజరు కావాలని,పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుంది అని తెలిపినారు. మరియు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రవాణా సౌకర్యాలు కొనసాగేలా చూడటమే తమ ప్రాధాన్యతని ఆమె పేర్కొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవం ప్రభుత్వ గుర్తింపు పట్ల హర్షం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

GAD – State Functions - Celebration of Vasavi Matha Jayanthi Festival as State Function every Year on "Vaisakha Shukla Paksha Dashmi" - Orders - Issued.

GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT

G.O.Ms.No.67 Dated: 22.04.2026
Read:-

Note of O.S.D. to Chief Minister Dated: 22.04.2026.

***

ORDER:

Government has decided to celebrate Sri Vasavi Matha Jayanthi Festival as State Function of Telangana on "Vaisakha Shukla Paksha Dashmi" every year.

2. Accordingly, all the District Collectors are requested to celebrate Sri Vasavi Matha Jayanthi as State Function on "Vaisakha Shukla Paksha Dashmi" every year. This year it is falling on 26th April.

3. The Youth Advancement Tourism & Culture Department is designated as Nodal department and shall take necessary further action in the matter, duly meeting the expenditure from their budget.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Spl. Chief Secretary to Govt., YAT&C Department, Telangana.
All Spl. Chief Secretaries / Prl. Secretaries / Secretaries of Telangana State Secretariat.
(with a request to inform the HoD's under their administrative control)
All the District Collectors in Telangana.
The Spl. Commissioner, I & PR, Telangana, Hyderabad.
Copy to:
The Director General of Police, Telangana, Hyderabad.
The Secretary to Governor, Lok Bhavan, Hyderabad.
The Prl. Secretary to Hon'ble CM, Telangana, Hyderabad.
The O.S.D to Chief Minister.
The O.S.D to Chief Secretary.
The P.S to Chief Minister.
The P.S. to All Hon'ble Ministers, Telangana State.
The P.S. to C.S/P.S to Secretary to Govt.(Poll.) /P.S to Addl. Secretary to Govt. (Proto.)
SF/SC.

//FORWARDED BY ORDER//

SECTION OFFICER



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఏప్రిల్ 23:**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్షం దశమి రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుటకు ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు కి అభినందనలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగురి వాసవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి కల్పన, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, మాజీ వర్తక సంఘ ప్రెసిడెంట్ ఎర్ర నాగేశ్వరరావు, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం ఆర్యవైశ్య మండల నాయకులు పట్టణ నాయకులు అందరూ శుభాభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఆదివారం 26వ తారీకు సాయంత్రం నేలకొండపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతోత్సవం నిర్వహిస్తామని తెలియజేశారు ఆర్యవైశ్య మహిళలతో ఘనంగాకుంకుమ పూజలు నిర్వహిస్తామని తెలియజేశారు.

# పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తుల ఆహ్వానం

**మన ప్రజావాణి/ పాల్వంచ / ఏప్రిల్ 23 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం నిర్వహించే TGSWR JC CET-2026 పరీక్షకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రవేశ విధానం, అర్హతలు, పరీక్ష విధానం తదితర వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా, దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఈనెల 25వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రవేశ పరీక్షను 15-05-2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఉన్నత విద్యలో ముందడుగు వేయాలని ప్రోత్సహిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న వారికి కరపత్రాలను పంపిణీ చేశారు. గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, ఆహారం వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం. అన్వేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.



# వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగు ఉండదు:

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
- సిబిఐ విచారణపై బిజెపి కాలయాపన చేస్తోంది
- హరీష్ రావు, కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలి -- సవాల్




**కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 23:** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు హాజరై, అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి కేంద్రాలను ప్రారంభించారు. మడిపల్లికాలనీ, పెగడపల్లి, గంగారం, పందిళ్ళ, లక్ష్మీపురం, ఇప్పలపల్లి, అరేపల్లి, తారుపల్లి, మిర్జంపేట, కాల్వశ్రీరాంపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. లక్ష్మీపురం గ్రామంలో కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ---రైతుల నుంచి కొనుగోలు చేసే వరి ధాన్యంలో ఎలాంటి గింజ కటింగు ఉండదని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యతతో కొనుగోళ్లు నిర్వహిస్తుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి విషయమై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణ కోరినా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కోర్టు తీర్పులో ప్రభుత్వ చర్యలను తప్పుపట్టలేదని, మరింత విచారణ జరపాలని సూచించిందని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం వంటి నిర్మాణాల్లో లోపాలు ఉన్నాయనే విషయాన్ని ప్రస్తావిస్తూ, బిఆర్ఎస్ నాయకులు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగ చర్చకు సవాల్ కాళేశ్వరం ప్రాజెక్టు, సాగునీటి అంశాలపై బిఆర్ఎస్ నేతలు హరీష్ రావు, కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. కేంద్రంపై విమర్శలు రాష్ట్రంలో రైతులు ఎక్కువగా బాయిల్డ్ రైస్ ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, కేంద్రం రా రైస్ మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతులకు అన్యాయం అని అన్నారు. కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు రైతుల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు వంటి ప్రాజెక్టులను ఉదాహరణగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ప్యాక్స్ స్పెషల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, మానిటరింగ్ అధికారి ఇమ్రాన్ మహమ్మద్, సీఈవో శ్రీనివాస్, మార్కెట్ సెక్రటరీ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం...

- ప్రారంభించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌ను గురువారం రోజు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలు ఏర్పడటం అభివృద్ధికి సంకేతమని తెలిపారు. వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానిక ప్రజలకు ఈ కన్వెన్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ...

- హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23** యాదగిరిగుట్ట ప్రభుత్వ ఆస్పత్రిలో టి.బి ముక్త్ భారత్ అభినయ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బృందం డా. వీణ ధవన్, అడిషనల్ కమిషనర్, సెంట్రల్ టీవీ డివిజన్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్న మెంట్ ఆఫ్ ఇండియా డా. రాజేశం, తెలంగాణ రాష్ట్ర టీబీ జాయింట్ డైరెక్టర్, యాదాద్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. మనోహర్ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అనంతరం క్షయ టిబి వ్యాధి గస్థులకు మిత్ర పథకం ఆధ్వర్యంలో పోషకాహర కిట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ ఆలేరు శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ కిట్లలల్లో బియ్యం, పప్పులు, వేరు శనగలు, వంట నూనె, చిరు ధాన్యాలు ఉంటాయి ఇవి రోగులకు రోగ నిరోధక శక్తిని పెంచి 6 నెలల చికిత్స సమయంలో త్వరగా కొలుకోవడానికి సహాయ పడుతాయని ఈ కిట్లను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సుమన్ కళ్యాణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. వంశీకృష్ణ, టిబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెంలో పోషక పక్షం ముగింపు




**ఏప్రిల్ 23 ప్రజావాణి చింతలపాలెం :** చింతలపాలెం మండలంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాలలో భాగంగా చింతలపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాముఖ్యతను, పోషకాహార లోపం వల్ల తలెత్తే సమస్యల గురించి క్షేత్ర స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలను మండల అధికారుల సమక్షంలో వివరించడం జరిగింది. కొంతమంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీలలో ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, సర్టిఫికెట్ ఇచ్చి వారిని స్కూల్ విద్యకు సన్నద్ధులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ఎంపీడీవో రామచందర్ రావు, ఎమ్మార్వో రామకృష్ణా రెడ్డి, ఎంపీ ఓ భూపాల్ రెడ్డి, చింతలపాలెం సర్పంచ్ రామకోటి రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు సరిత, వీణ మరియు అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

# కలెక్టరేట్లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు...

- భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతీక.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23** భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతీక అని, త్యాగం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. గురువారం రోజు కలెక్టర్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి, మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి గంగా నదిని స్వర్గం నుంచి భూమిపైకి తీసుకువచ్చిన గొప్ప తపస్వి అని కొనియాడారు. అనంతరం అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సాహితీ, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, కుల సంఘాల నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- లక్ష్మీపూర్, గూడెం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




**బెజ్జంకి, ఏప్రిల్ 23(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్, గూడెం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆ యొక్క గ్రామాల సర్పంచ్‌లు ముక్కిస కవిత – రత్నాకర్ రెడ్డి, గూడెం గ్రామ సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత గ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తేమ శాతం నిబంధనలు పాటిస్తూ వడ్లు తీసుకురావాలని, రైతులకు మద్దతు ధర కల్పించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. మధ్యవర్తులను నమ్మి బయటకు అమ్మి నష్టపోవద్దని రైతులను కోరారు. లక్ష్మీపూర్ గ్రామ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

- గ్రామ సర్పంచ్ మ్యా కమల్ల తిరుమల వెంకటేష్ ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్.పాలకవర్గ సభ్యులు





**జమ్మికుంట ఏప్రిల్ 23( ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో రైతుల సౌకర్యం ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం మద్దతు ధరకు నేరుగా కేంద్రంలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు సూచించారు రైతులు నాణ్యమైన ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకోవచ్చు ఈ కొనుగోలు కేంద్ర ద్వారా సరైన గిట్టుబాటు ధరను పొందాలని కోరారు తెలంగాణా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వార వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మ్యా కమల్ల తిరుమల వెంకటేష్ ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్.పాలకవర్గ సభ్యులుదీని అనంతరం సర్పంచ్ తిరుమల మాట్లాడుతూ రైతులు మీరు పండించిన వరి ధాన్యమును గ్రామాల్లల్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు గ్రేడ్ – – ఏ రకానికి ధర 2,389/- కు అమ్ముకోగలరు. రైతులకు అందుబాటులో త్రాగునీటి సౌకర్యం అన్నీ సౌకర్యాలు కల్పించడం జరిగినది కావున రైతులు నేరుగా ఐకెపి మీ యొక్క ధాన్యమును అమ్ముకోగలరుఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులకు సూచనలిస్తూ రైతులకు బార్థాన్ సంచులు తీసుకోగలరు అందుబాటులో ఉంచుతూ కాంటాలు తొందరగా అయ్యే విధముగా చూసుకోవాలి ఆకాల వర్షం వచ్చినప్పుడు రైతులకు టార్పలిన్స్ ఇవ్వవలెను తేమ సాకుతో మిల్లుల వద్ద కోతలు, తరుగు పెట్టినచో వెంటనే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందిఈ కార్యక్రమము లో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి ఆదిత్య రాజు గ్రామ సర్పంచ్ మ్యా కమల్ల తిరుమల వెంకటేష్ ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ వార్డు సభ్యులు పసరగుండ శ్రీనివాస్ సింగవేణచంద్రమౌళి తాళ్లపల్లి ఆంజనేయులు ఐకెపి పద్మ సిసి పరమేశ్వరి వివో ఏ ప్రియాంక వి ఓ ఏ స్వప్న వివో ఏ రమ ప్రెసిడెంట్ రెండు అమాలి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట తహసీల్దార్ నల్లా వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన

- నల్లా నారాయణ రెడ్డిచిత్ర పటానికి ఘన నివాళులు
- జమ్మికుంట తహసీల్దార్ నల్లా వెంకటరెడ్డికి పితృ వీయోగం
- తమ స్వ గ్రామంలో కలిసి పరామర్శించిన
- తనుగుల గ్రామ ఉప సర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్ కాంగ్రెస్ నాయకుడు జక్కే రాజేష్



**జమ్మికుంట ఏప్రిల్ 23 (ప్రజావాణి)**
జమ్మికుంట మండలంలో తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నా నల్లా వెంకటరెడ్డి తండ్రి నల్లా నారాయణ రెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసి తనుగుల గ్రామ ఉప సర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్ కాంగ్రెస్ నాయకుడు జక్కే రాజేష్ పెద్దపెల్లి జిల్లా ముత్తారం ధర్మబాద్ గ్రామంలో కలిసి వారి తండ్రి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, మృతిని ఆత్మ శాంతించాలని ప్రార్థిస్తూ తమ తండ్రి విషాదాన్ని వారికి కుటుంబ సభ్యులు తట్టుకునే శక్తిని, ధైర్యాన్ని ఆ దేవుడు అందించాలని ఆకాంక్షించారు

# అంగన్వాడీలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం




**రాయికల్; ఏప్రిల్ 23 (ప్రజావాణి):** రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ ఇటిక్యాల గ్రామంలో 4వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మరియు 3 సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అనూహ్య వెయ్యి రోజుల ప్రాముఖ్యత గూర్చి, గర్భిణీలకు బాలింతలకు ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు పోషకాహారం, మిల్లెట్స్, ఆరోగ్య పరీక్షలు ప్రోటీన్స్ విటమిన్స్ కలిగిన ఆకుకూరలు కూరగాయల ప్రాముఖ్యత గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డు సభ్యులు నిగ భూమేశ్వర్, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, సహేరా, బుజ్జమ్మ, సుజాత, అనురాధ, రమ్య, మరియు ఏఎన్ఎమ్స్ భాగ్యలక్ష్మి, రజిత, ఆశా కార్యకర్తలు రమాదేవి, వనిత, సుమలత, వీవో సభ్యులు రాధ మరియు గర్భిణీలు బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు

శుక్రవారం, ఏప్రిల్ 24, 2026
ప్రజావాణి తెలుగు దైని



## కాంగ్రెస్ పార్టీ జిల్లా మోలుగూరి సదయ్య ను సన్మానించిన దళిత సంఘాల నాయకులు




**జమ్మికుంట ఏప్రిల్ 23 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లో వారి నివాసంలో మోలుగూరి సదయ్య కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా నియామకం అయినా సందర్భంగా వారి ఆఫీస్ జమ్మికుంట లో దళిత సంఘ నాయకులు సంఘమిత్ర సొసైటీ ఫౌండర్ సరిగొమ్ముల హరి ప్రసాద్ ( ఎన్.ఆర్.ఐ) దళితరత్న సరిగొమ్ముల మనోహర్, మంద శివ శంకర్, రామంచ రాకేష్, మామిండ్ల మల్లయ్య, కునబోయిన కుమార్ తదితరులు మోలుగురి సదయ్య ను శాలువ తో ఘనంగా సన్మానం చేసి స్వీట్ తినిపించినరు. దళిత రత్న మనోహర్ మాట్లాడుతూ మోలుగూరి సదయ్య సామాన్య కాంగ్రెస్ కార్యకర్త స్థాయి నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక అయినందున హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ దళిత వర్గాలకు ప్రభుత్వం ధ్వారా ఏ అవసరం ఉన్న నా దృష్టి కి తీసుకవస్తే అ పని చేపిస్తా అని తెలిపినారు.

## ఎంపీపీఎస్ పాఠశాల సందర్శించిన జిల్లా కలెక్టర్




**ప్రజావాణి// రామగుండం** ఎల్కలపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి 100% అర్థమయ్యే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోటీ ప్రపంచంలో ముందుండేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి ప్రతిభను వెలికితీయాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, రోజుకు కనీసం ఒక గంట ఇంట్లో చదివేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## నాన్ బెయిల బుల్ వారెంట్ కేసులో 14 రోజుల రిమాండ్

**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని తారాపూర్ గ్రామంలో ఒకరికి 14 రోజుల రిమాండ్ 2024, బార్య పెట్టిన వరకట్నం కేసులో కోర్టు వాయిదాలకు సరిగా రానందున కొలగాని నవీన్ S/o మల్లేష్ , 21 ఎతీం, ముదిరాజ్,కూలీ, R/o తహరాపూర్ నాన్ బెయిల్ వారంట్ కాగా శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ ఈరోజు 23.04.2026 న, నాన్ బెయిల బుల్ వారెంట్ ఎక్సెక్యూషన్ చేసి పరకాల కోర్ట్ లో ప్రవేశ పెట్టగా.. పరకాల జ్యూడిషల్ మేజిస్ట్రేట్ శ్రీ సాయి శరత్ గారు. అట్టి వ్యక్తిని పరకాల సబ్ జైలుకు 14 రోజులు రిమాండ్ పంపినారు.. మరియు డ్రంకెన్డ్రైవ్ కేసుల లో.. ముగ్గురికి జరిమానా 1500/- బాట విషయంలో గొడవపడిన పత్తిపాకకు చెందిన కత్తి పతుషా ,కత్తి ఓదెలు, కత్తి జామునలకు. కేసులు అయి.. జరిమానా కట్టినారు...

## అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**రాయికల్; ఏప్రిల్ 23( ప్రజావాణి) :** రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ హాజరై, అంగన్వాడీలో అందించే సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలను తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రంలోకి పంపాలని, అంగన్వాడీ కేంద్రంలో ఆంగ్ల బోధన జరుగుతుందని, పిల్లల పోషణ స్థితిని మెరుగుపరుచుచు వారికి కావలసిన పోషకాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాలను అందిస్తూ, వారి ఆరోగ్య రీత్యా గృహ సందర్శన ద్వారా వారికి కావలసిన సేవలు అందిస్తూ తల్లి బిడ్డల సంరక్షణ చూస్తూ అంగన్వాడీ విద్య పిల్లల పట్ల పునాదిగా ఉంటుందని, ప్రైవేట్ స్కూల్లలో పిల్లలకు విద్య మెదడుపై భారం పడి పిల్లల ఎదుగుదలను అనుచుతుందని ఆడుతూ పాడుతూ విద్య అంగన్వాడీలో అందిస్తారని ఆమె అన్నారు. కాగా పోషణ పక్వాడ్ పై ప్రతిజ్ఞ చేశారు. 7 నెలల చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోదాసు రాజేష్,మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల మణెమ్మ ,పంచాయతీ కార్యదర్శి దివ్యజ్యోతి,కొత్తపేట సర్పంచ్ మీనుగు రాజగంగు-అంజయ్య, ఉప సర్పంచ్ తునికి రంజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత,కారోబార్ జలంధర్, ఆయా లక్ష్మి, కొత్తపేట అంగన్వాడీ టీచర్లు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## చదువే మన జీవన శైలిని మార్చుతుంది



**రాయికల్; ఏప్రిల్ 23 (ప్రజావాణి):** మన జీవన శైలిని మార్చగలిగేది చదువు ఒక్కటేనని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు. 2025-26విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా గురువారం ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదివిన విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదవడం రాయడంతో పాటు తమకు నచ్చిన రంగంలో నైపుణ్యం పెంచుకుని వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల రెవెన్యూ అధికారి పద్మయ్య మాట్లాడుతూ చదువు వల్ల సంపాదించిన జ్ఞానం మనల్ని గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. పిల్లలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్,ఎండి రాజమహ్మద్, అయిత పద్మ,జి.తరంగిణి,ఏనుగు రజిత,ఎస్.శోభ, సీఆర్పీ కె. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే వారోత్సవాలను జయప్రదం చేయాలని సి ఐ టి యు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**




**జమ్మికుంట ఏప్రిల్ 23 (ప్రజావాణి):** జమ్మికుంట మండల కేంద్రంలో గురువారం రోజున ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించిన అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ1886లో చికాగో నగరం లో మరణించిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించాలని140 సంవత్సరాల క్రితం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పనిగంటల తగ్గింపు కోసం, వీరోచిత పోరాటం నిర్వహించిన కార్మిక వర్గ ఆత్మర్పణ తో ఏర్పడిన ఎర్రజెండా కార్మిక వర్గానికి పీడత ప్రజలకు అనేక హక్కులను సాధించి పెట్టిందని, భవిష్యత్ కార్మిక పోరాటాలకు బాసటగా నిలుస్తుందని తెలిపారుపాలక దోపిడి ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా నిలిచే ది దోపిడీ లేని సమాజం ఏర్పాటు కోసం, సమ సమాజ స్థాపనకు ఎర్రజెండా ఒక్కటే దిక్సూచి అని అన్నారుమే డే సందర్భంగా పల్లె పల్లెనా ఎర్రజెండా ఎగురవేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలనికేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల సవరణను, పని గంటల పెంపును, పెట్టుబడుదారి, బడ పారిశ్రామిక, అనుకూల విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని, కులం ప్రాంతం మతాల పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుందని, ఆరోపించారురోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, కార్మికులకు ఉద్యోగ భద్రత లేక, కనీసవేతనాలు అందుబాటుసమాన పనికి సమాన వేతనంపర్మినెంట్ పనిలో పర్మెంటు ఉద్యోగుల నియమించకుండాకాంటాక్ట్,అవుట్ సోర్సింగ్, వివిధ స్కీముల పేరుతో కార్మికులతో పని చేయించుకుని యదేచ్ఛగా ప్రభుత్వాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని, దీని ద్వారా దేశ అభివృద్ధికి ఆటంకంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తెలిపారుకేంద్రం తీసుకొస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం వంత పాడుతుందని, దానిలో భాగంగానే పని గంటల పెంపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిందని, రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు కనీస వేతనాలు అమలు చేస్తాం కాంటాక్ట్ చేస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క కార్మిక వర్గ సమస్య పరిష్కారం చేయలేదని, కార్మికులు సమ్మెలు పోరాటాలు చేస్తే పోలీస్ నిర్బంధాలను ఉపయోగిస్తుందని, ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జక్కుల రమేష్ యాదవ్, కార్మికులు మధునయ్య, పోచయ్య,చల్ల ప్రభాకర్, కిరణ్ ప్రవీణ్, మల్లేష్, సాయి రాకేష్ సది తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దుకై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాదయాత్ర ఉత్సాహంగా విజయవంతం




**జమ్మికుంట ఏప్రిల్ 23 (ప్రజావాణి):** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పర్యావరణ రక్షణ కోసం డంపింగ్ యార్డ్ రద్దు డిమాండ్తోఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఈరోజు సాయంత్రం పోతిరెడ్డిపేట పోచమ్మ గుడి వద్ద ప్రారంభమై ఉత్సాహభరితంగా కొనసాగుతోందిఈ పాదయాత్ర పోతిరెడ్డిపేట నుండి ప్రారంభమై వెంకట్రావుపల్లి, సిరిసపల్లి, గణేశ్ నగర్, సిరిసపల్లి క్రాస్ రోడ్ మార్గంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగనుందిపాదయాత్రలో గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్నారుమహిళలు యువత రైతులు పెద్ద ఎత్తున పాల్గొని డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టే ఏ నిర్ణయాన్నీ అంగీకరించము. డంపింగ్ యార్డ్ రద్దు వరకు మా పోరాటం ఆగదు అని స్పష్టం చేశారుడంపింగ్ యార్డ్ కారణంగా భూముల విలువలు తగ్గిపోవడం కాలుష్యం పెరగడం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారుఈ పాదయాత్ర ద్వారా ప్రజల గళాన్ని ప్రభుత్వానికి బలంగా వినిపించడమే లక్ష్యమని తెలిపారుపాదయాత్రలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొంటుండగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం ప్రజల ఐక్యత స్పష్టంగా కనిపిస్తోంది

# గిరిజన మ్యూజియంపై ఐటీడీఏ పీవో బి.రాహుల్ పై అభినందల అక్షింతలు వెదజల్లుతున్నాయి...

- **రాష్ట్రం, దేశం దాటి ఖండాంతరాలలో గిరిజన మ్యూజియం యొక్క ప్రత్యేకత**
- **ఐటీడీఏ బాస్ పీవో బి.రాహుల్ ఒక ప్రత్యేకత**




**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 23):** ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు,పెయింటింగ్ చిత్రాలు పర్యాటకులకు ప్రతిబింబించేలా, ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు సుస్మిత యాదవ్,దిశ అన్నారు. గురువారం రోజు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నకు చెందిన సుస్మిత యాదవ్, దిశా ప్రస్తుతం కుంటాలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ఆర్ట్, మ్యూజిక్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నామని, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన మాకు, ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఉందని తెలుసుకుని, మ్యూజియమును సందర్శించి, మ్యూజియం లో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుణ్ణంగా తిలకించామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు, పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు, వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో, ఇంగ్లీషులో ముద్రించి, ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం, సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. అనంతరం ఆదివాసి మహిళల సాంప్రదాయ దుస్తులు ధరించి, మ్యూజియం గురించి వారి మనసులోని భావాలు వారి మాటల్లో తెలియజేశారు. ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియం అత్యుత్తమ గిరిజన మ్యూజియంలో ఒకటని, ఇక్కడి ప్రతి వస్తువు అద్భుతంగా, ప్రత్యేకంగా ఉన్నాయని, ఇక్కడి సిబ్బంది ఎంతో ఓర్పుతో సందర్శకులతో చాలా అంకితభావంతో ఎవరు వ్యవహరిస్తున్నారని, భాష అవరోధాలు ఉన్నప్పటికీ వారు మాకు ప్రతి విషయాలను అర్థమయ్యేలా వివరించారని, ఈ మ్యూజియం చాలా అద్భుతంగా ఉందని, అలాగే పని చేస్తున్న సిబ్బంది ప్రవర్తన కూడా మాకు ఎంతో నచ్చిందని, ఇక్కడ ప్రదర్శించిన గిరిజన వస్తువులన్నీ మాకు చాలా ఇష్టమని, మేము ఈ మ్యూజియంలో మళ్ళీ సందర్శించడానికి ఇష్టపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు డీఎస్ఓ ప్రభాకర్ రావు, వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా వేదిక పై మందమర్రి విద్యార్థుల ప్రతిభ

- **డాక్టరేట్ పట్టా సాధించి యువతకు ఆదర్శం**

**మందమర్రి, తెలుగు వార్త ఏప్రిల్ 23:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన బాసాని మంజుల, సారంగపల్లి గ్రామానికి చెందిన రామగిరి శేఖర్ లు డాక్టరేట్ పట్టాలు సాధించారు. ఉస్మానియా వేదికపై మందమర్రి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, యువతకు ఆదర్శంగా నిలిచారు. విద్యా విలువలపై పరిశోధనకు డాక్టరేట్ సాధించిన డాక్టర్ బాసాని మంజుల. మంజుల తండ్రి బాసాని రాజలింగు సింగరేణి సంస్థలో కోల్ కట్టర్ గా పనిచేసి పదవీ విరమణ పొందారు. మంజుల భర్త సూర్య కృష్ణమూర్తి ఎస్సైగా పనిచేస్తున్నారు. అదేవిధంగా సారంగపల్లి యువకుడు, పేద రైతు కూలీ కుటుంబం నుంచి వచ్చి యువతకు ఆదర్శంగా నిలచిన రామగిరి శేఖర్. రామగిరి లింగయ్య, రత్న దంపతుల కుమారుడు శేఖర్. చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు పయనిస్తూ తనలో ఉన్న జిజ్ఞాసతో అత్యున్నత స్థానాలకు చేరాడు శేఖర్. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో డాక్టరేట్ సంపాదించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన వీరిద్దరూ ఒక లక్ష్యాన్ని ముందు ఉంచుకొని, ఆ లక్ష్యాన్ని చేదించారు. లక్ష్యాలను సాధించి యువతకు ఆదర్శంగా, ప్రేరణగా నిలిచారని వారి శ్రేయోభిలాషులు, గ్రామస్తులు పేర్కొన్నారు. వారి ఇరువురికి అభినందనలు తెలియజేశారు.




# విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది..

- ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.








**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 23):** మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్‌జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బీటీ రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బీటీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ.2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని వివరించారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా మంచి ఆహారం తీసుకుంటూ, మెరుగైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్న బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందన్నారు. ఇంటి వద్ద తల్లులు చేసే వంటల రుచిని గుర్తు చేసేలా పోషకాహారంతో కూడిన మెనూను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ అందించే ఆహారం విషయమై స్పష్టమైన ప్రణాళికతో హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని, వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పేదవారి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏటీసి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలక్ట్రీషియన్, మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణల ద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయపూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని, "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు. పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచుతూ, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం రూ.53 కోట్లు మంజూరు చేయగా, భద్రాచలం ఐటీడీఏకు రూ.6 కోట్లు, ఈ పాఠశాలకు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహించేలా తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం డెలివరీ విషయంలో మిల్లర్లు జాగ్రత్తలు తీసు కోవాలి...

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23ం:**రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. గురువారం రోజు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి లతో కలిసి యఫ్.సి.ఐ అఫీషియల్స్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించబం జరిగింది. ఈ సమావేశంలో రైస్ మిల్లులలో సి ఎం ఆర్ బియ్యం డెలివరీ విషయంలో చిన్న చిన్న కారణాల వల్ల బియ్యం రిజెక్షన్ అవు తున్నాయని , దీనివలన మిల్లర్లు చాలా నష్ట పోతున్నారని , బియ్యం పెట్ట డానికి కూడా ముందుకు రావడం లేదనే దాని పై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం రిజెక్షన్ కావడానికి గల కారణాలు యఫ్.సి.ఐ అధికారులతో చర్చించడం జరిగిందని , రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపగా , వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి , జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు హరికృష్ణ , యఫ్ సి ఐ అధికారులు , రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పసుపునూరి నాగభూషణం ఇతర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పైడిగూడెం గ్రామంలో వికలాంగుడికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి

- మానవత్వం చాటుకున్న ఏచ్చు రవి



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 23**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజక వర్గం కూనవరం : మండలం కూనవరం గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏచ్చు రవి తన మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. ఇప్పటికే మండలంలో 5 కుటుంబాలను దత్తతు తీసుకుని ప్రభుత్వం నుండి ప్రశంస పత్రాన్ని పొందాడు. అదేవిధంగా గురువారం నాడు పైడిగూడెం గ్రామానికి చెందిన బతుల కొమరయ్య కుటుంబాన్ని నేనున్నా అంటూ, దత్తతు తీసుకున్నాడు. కొమురయ్యకు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో ఇంటికి పరిమితం అయ్యాడు. విషయం తెలుసుకున్న తన సొంత డబ్బులతో ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు 30 కేజీల బియ్యం 1000 అందజేశాడు. బత్తుల కొమరయ్య కుటుంబానికి ఏ అవసరం వచ్చినా నేను ఉన్నాను అని, తన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఉపాధి హామీ పనులు పరిశీలించి

- IKP సెంటర్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఆర్ డి ఏ , పి .డి వై. శేఖర్ రెడ్డి




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజక వర్గం ఏప్రిల్ 23:**ఈరోజు అడవిదేవులపల్లి మండలంలోని అడవిదేవులపల్లి, ఉల్సాయి పాలెం గ్రామంలో డి ఆర్ డి ఏ , పి .డి వై. శేఖర్ రెడ్డి ఉపాధి హామీ పనులలో బాగంగా నర్సరీలు,ఉపాధి హామీ పనులు పరిశీలించి ఎండకాలం దృష్ట్యా పనుల కు వచ్చిన కూలీలకు టెంట్ ,చల్లని నీరు,ORS, First aid కి ప్యాకెట్లు,ఇవ్వాలని ఆదేశిం చడమైనది.అలాగే IKP సెంటర్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా తగిన సమయంలో లారీ ల ద్వారా మిల్లర్లలకు పంపాలని రికార్డులు తనిఖీ చేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో MPDO వీణ.మోసిన్ బిన్ అహ్మద్, తహశీల్దార్ రాగ్యా నాయక్,APO,APM,కార్యదర్శి యం.రవికుమార్,EGS సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం:దున్నపోతుల గండి లిఫ్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 23:**నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (BLR) ఇరిగేషన్ అధికారులు సిఈ శ్రీనివాస్ రెడ్డి , ఎస్ సి మల్లిఖార్జున , ఈఈ కేశవ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.... పనుల పురోగతి ని అడిగి తెలుసుకున్న ఆయన అధికారులకు ,కాంట్రాక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు... లిఫ్ట్ పనులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -BLR మాట్లాడుతూ..పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు... రైతుల సాగునీటి కష్టాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని,పనులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీటిని రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు... రైతుల సంక్షేమం కోసం మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు... సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ఎకరాకు నీరు అందించాలన్నదే మా లక్ష్యం" అని బత్తుల లక్ష్మారెడ్డి చెప్పారు... రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు...ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల ప్రసిడెంట్ బాలు నాయక్, స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు BLR బ్రదర్స్ పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో ప్రైవేట్ స్కూల్లో దోపిడి జరుగు తుంది

- ప్రైవేటుస్కూళ్లు.. దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోయింది..
- నిబంధనలు బిన్నంగా స్కూల్లోనే పుస్తకాలు కొనాలి.
- యూనిఫారం బట్టలు అదే
- స్కూళ్లు ఆదేశాలు పాటించాలి
- మెడలో వేసే టైల్స్,బెల్టులు అక్కడే కొనక పోతే చర్యలే?








**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలోని పలాస డివిజన్ లోనీ ప్రవేట్ స్కూళ్లు కాలేజీల్లో అవినీతి జరిగేందుకు ఆస్కారం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంస్థల్లో చేరే విద్యార్దుల తల్లి తల్లిదండ్రులు కు మాయ మాటలు చేర్పించారు. తీరా చెప్పే మాటలు కు చేసే పనులకి పొంతన లేదనీ ఇక్కడ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జంట పట్టణంలోని ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు విద్య చెప్పే అవకాశం లేకుండా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..ఇక్కడ దగ్గర్లో నివాసం ఉంటున్న ఓ చిరుద్యోగి. తనకొచ్చిన రూ. 12 వేలతో ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ ఏడాది అతని పిల్లలు 6వ, 5వ తరగతులకు వస్తున్నారు. వారి భవిష్యత్తు బాగుంటుందని పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చే ర్పించాడు. అక్కడ ఫీజులే ఒకరికి రూ. 25 వేలు, మరొకరికి రూ. 20 వేలు. ఇవి కాక పుస్తకాలు, యూనిఫాం, షూ, టై, నోటు పుస్తకాలు, రవాణా వం టివన్నీ లెక్క వేసుకుంటే ఇద్దరికీ కలిపి రూ. అర లక్షపైగా అవుతోంది. తనకొచ్చే జీతం ఇంటి ఖర్చులకే సరిపోతుంది. పిల్లల భవిష్యత్తు కోసం అ ప్పుచేసేనా చదివించాల్సి వస్తుందని ఆ తండ్రి చెబుతున్నాడు. మండలంలోని మరో గ్రామానికి చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఓ రైతు కుమారుడు ఇటీవల తొమ్మిదో తరగతి పూర్తిచేశాడు. కుమారుడి భవిష్యత్తు బాగుంటుందని పలాస లోని.ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతిలో చేర్పిందామని భావించాడు. అక్కడ ఫీజు, ఇతర ఖర్చులు ఏడాదికి సుమారు రూ. అర లక్షకు పైగా అవుతుం దని చెప్పడంతో అవాక్కయ్యారు. పిల్లవాడి భవిష్యత్తును ఆలోచలో పడ్డాడు. నిజానికి ప్రైవేట్ స్కూళ్ల కాలేజీలు చదివే విద్యార్థులు చదువు కొనే పరిస్థితి ఉందని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు..

విద్యాశాఖ అధికారులు పట్టించు కోక పోవడము వల్ల ప్రైవేటు స్కూళ్లు కాలేజీలు తమ ఇస్తాను సారంగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

శుక్రవారం ,
ఏప్రిల్ 24 , 2026
మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ



## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- మొక్కజొన్న, పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**బెజ్జంకి,ఏప్రిల్ 23(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో పోసిన పొద్దుతిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, పూసిన ధాన్యం ఖర్చులకు కూడా సరిపడడం లేదని తమ గోడును మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన రసమయి బాలకిషన్, కేంద్రమంత్రి బండి సంజయ్ ఈ మార్కెట్‌ను సందర్శించి రైతులకు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ చూపి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా కృషి చేయాలని కోరారు.మార్కెట్ యార్డ్‌లో యంత్రాల కొరత, మంచినీటి సౌకర్యం లేకపోవడంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ యార్డ్‌లో కనీస వసతులు కల్పించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మన్,బిఆర్ఎస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల గ్రాడ్యుయేషన్ డే

- దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం: ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి





**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజావాణి) :**స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వీడ్కోలు వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, నేటి బాలలే రేపటి దేశ పౌరులని పేర్కొన్నారు.?విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రమశిక్షణతో కూడిన నడవడికను అలవార్చుకోవాలని, తద్వారా తమ భావి జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 5వ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాలల్లో (6వ తరగతి) చేరబోతున్న విద్యార్థులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉన్నందున వేసవి సెలవుల్లో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇండ్ల సూరయ్య, అనిల్ కుమార్ పూదోట, మర్రి రాజు, కొర్పొజు మంజులరాణి, కన్యధార అనిల్ కుమార్, భూక్యా క్రాంతి, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో భవననిర్మాణానికి విరాళం



**జమ్మికుంట ఏప్రిల్ 23 ( జనం రిపోర్టర్):**జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో నిర్మాణం చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఒక గది పూర్తి కావడానికి 500000/- ( ఐదు లక్షల) రూపాయలు అవుతున్నాయి. ఇందులో ఒక సగం గది నిర్మాణం పూర్తి కావడానికి కావలసిన డబ్బులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు హామీ ఇచ్చినారు. ఈరోజు 50000 ( యాభై వేల) రూపాయలు పాఠశాల ప్రబంధకారిణి సభ్యులకు అందజేసినారుఅలాగే వెల్దండి రాజు 101000/- (ఒక లక్ష ఒక వెయ్యి) రూపాయలు విరాళం అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్టీరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి సమితి అధ్యక్షులు ఆవాల రెడ్డి ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్ పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుని సమాధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జోగిపేట లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సత్యవ్రత్ అనారోగ్యంతో మరణించిన సమాచారం తెలుసుకొని సమాధి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సత్యవ్రత్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీకి చేసిన సేవలు ప్రతి కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లో పాల్గొనడన్ని గుర్తుచేసుకున్నాడు.అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చదువురాని దద్దమ్మ పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు.




**మంథని. మన ప్రజావాణి.**మంథని లో ఈ రోజు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు సత్యం గార్లు మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ 20వ తారీఖున నస్తురుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని మా నియోజకవర్గ నికి మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు అభివృద్ధి చేస్తూ మేడిగడ్డ సందర్శన చేస్తూ c ఎరేవంత్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది . ఉనికి చాటుకోవాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబును ఏకవచనంతో మాట్లాడుతూ తిట్టినందుకు దానిమీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే నువ్వు ఎమ్మెల్యే అయ్యావు పుట్ట మధు గుర్తుంచుకో పేదలకు న్యాయం చేసే విధంగా మంత్రి శ్రీధర్ బాబు గారు చూపుడు వేలుతో నడుస్తుందని ముఖ్యమంత్రి సభ మీద చెప్పడం జరిగింది అది ఓర్చుకోలేక రాబోయే రోజుల్లో శ్రీధర్ బాబు కు మంచి పేరు వస్తుందని మతిభ్రమించి మాట్లాడతున్నావు

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం -- తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్23 :**అందోల్ జోగిపేట్ పిల్లల చదువు పై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకున్నప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల జోగిపేట (బాలికలు)లో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తమ సూచనలు, సలహాలు అందించాలని, సమస్యలు ఉన్నపక్షంలో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమస్యలను స్వీకరించి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంపొందించేందుకు హాస్టల్‌లో ప్రతిరోజు ఒక గంటపాటు ఇంగ్లీష్‌లోనే మాట్లాడే విధానాన్ని అమలు చేయాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల కు ఆదేశించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు, ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తోందని, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ప్రతి











నెల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరై, పిల్లలతో కలిసి ఒక పూట భోజనం చేసేలా అన్ని వసతి గృహాలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో పెరుగుతున్న మానసిక, భావోద్వేగ సమస్యలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి వారికి మానసిక ధైర్యం అందించాలని సూచించారు.విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న సబ్జెక్టులను ఎంపిక చేసుకుని, తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి, సంక్షేమ వసతి గృహాలలో అందుతున్న నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం 2025-26 విద్యాసంవత్సరంలో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ప్రిన్సిపాల్ రజని, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్రవంతి, డిప్యూటీ వార్డెన్ జ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై సింగల్ విండో చైర్మన్ హరి ప్రసాద్ ఘాటైన స్పందన

- విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు

**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 23 :**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం చిట్రెడ్డిపల్లి సమీపంలో రైతుల సమస్యలపై సింగల్ విండో చైర్మన్ హరి ప్రసాద్ కీలకంగా స్పందించారు. విద్యుత్ సర్వీసుల విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విద్యుత్ శాఖ అధికారులను ప్రత్యక్షంగా నిలదీశారు.రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన హరి ప్రసాద్, డబ్బులు చెల్లించి దరఖాస్తులు ఇచ్చినా సర్వీసులు మంజూరు కాకపోవడం అన్యాయమని స్పష్టం చేశారు. రైతులు ఎన్నిసార్లు ఏఈ కార్యాలయాన్ని సంప్రదించినా పరిష్కారం లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.మరోవైపు, బోర్లు ఉన్న



రైతులకు విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పంటలు ప్రమాదంలో పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కొంతమంది ప్రభావశీలులు బోర్లు లేకపోయినా విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పొందడం తీవ్రమైన లోపమని పేర్కొన్నారు.“నియమాలు అందరికీ సమానంగా ఉండాలి. రైతుల హక్కులను ఎవరూ కాదనలేరు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతే చూస్తూ ఊరుకోం” అని హరి ప్రసాద్ స్పష్టంగా హెచ్చరించారు. అక్రమంగా మంజూరైన కనెక్షన్లపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారి, గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుతామని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ఎస్టిమేట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
రైతుల పక్షాన నిలబడి సమస్యను బహిరంగంగా ఎత్తిచూపిన హరి ప్రసాద్ చర్యలకు స్థానిక రైతులు మద్దతు తెలిపారు.

## అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభా పాటవం

- టాపర్లను సన్మానించిన మండల తహసీల్దార్ అబిద్ అలీ

**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజావాణి) :**చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కళాశాలకు పేరుప్రతిష్టలు తీసుకువచ్చారు. 2025-2026 విద్యా సంవత్సరంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తహసీల్దార్ అబిద్ అలీ విద్యార్థులను అభినందించారు.

చదువే ఉన్నత శిఖరాలకు వారధి: తహసీల్దార్

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన చదువు ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోగలరని, తల్లిదండ్రుల మరియు గ్రామం యొక్క గౌరవాన్ని కాపాడాలని ఆయన ఆకాంక్షించారు.

పోటీ ప్రపంచంలో అప్రమత్తత అవసరం: ప్రిన్సిపాల్

కళాశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇదే ఉత్సాహాన్ని పై చదువుల్లోనూ కొనసాగించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో నిరంతర అప్రమత్తత, గురువుల పట్ల గౌరవం కలిగి ఉంటేనే విజయం సాధ్యమని ఆమె పేర్కొన్నారు.

ఎంపీసీ విభాగం (ప్రథమ సంవత్సరం)
మెండే వినయ్ (458/470)









భూక్య నవీన్ (455/470)
మన్నం స్రవంతి (437/470)
బైపీసీ విభాగం (ప్రథమ సంవత్సరం)
సోమ లక్ష్మి గణేష్ (422/440)
లింగాల సాత్విక్ (329/440)
బండి అఖిల (292/440)
ఎంపీసీ విభాగం (ద్వితీయ సంవత్సరం)
గంధం హాసిని (971/1000)
మహమ్మద్ ఫరూక్షీ ఖాదీర్ (918/1000)
దేవులపల్లి రంజిత్ (845/1000)
బైపిసి విభాగం (ద్వితీయ సంవత్సరం)
యుద్ధమారి అంజని (934/1000)
లక్క అంజలి (876/1000)
కూసా అనూష (873/1000)
సీఈసీ విభాగం (ద్వితీయ సంవత్సరం)
జన్ను పూజిత (806/1000)
వాంకుడోత్ శ్రీవిద్య (636/1000)
బి. వైష్ణవి (577/1000) లు మంచి మార్కులు సాధించి విద్యా రంగంలో వారి పేరును చాటుకున్నారు.?ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రషీద్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు,మండలంలోని వివిధ గ్రామాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన అవసరం: పిఓఐసి రామలక్ష్మి

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 23**

బాల్య వివాహాలు సమాజానికి తీవ్రమైన అనర్థాలను కలిగిస్తాయని పిఓఐసి రాములమ్మ తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలోని అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తల కోసం బాల్య వివాహాల నివారణ, చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నతనంలోనే గర్భం దాల్చడం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు ఉంటాయని పేర్కొన్నారు. సరైన వయస్సుకు ముందే వివాహాలు జరగడం వల్ల మహిళలు భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి, బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.అలాగే సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొంటూ, వారికి విద్య, ఆరోగ్య పరిరక్షణ అత్యవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన, రాధమ్మలు, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# చేవెళ్ల డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ గిరిజనుల హామీల అమలు కోసం ఉద్యమిస్తాం

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ పిలుపు.





**కొత్త గూడెం/మన ప్రజావాణి (ఏప్రిల్ 23):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు అమలు చేస్తామని, ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయకుండా గిరిజనులకు మోసం చేస్తున్న ప్రభుత్వంపై వ్యతిరేకిస్తూ త్వరలోనే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతుందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీ రామ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం రోజు కొత్తగూడెం క్లబ్ లో వాంకుడోత్ అమర్ సింగ్ అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆర్ శ్రీరామ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో, అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు 15 రకాల వాగ్దానాలు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటన్నిటిని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు అమలు చేస్తామన్న ప్రభుత్వం రెండున్నర ఏళ్ల అవుతున్న, ఒక్క హామీని కూడా అమలు చేయకుండా 40 లక్షల మంది గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని, అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి ఇంటికి 12 లక్షల రూపాయలు రుణమిస్తామన్నారు. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా, గూడెం గ్రామపంచాయతీకి ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో మైదాన ప్రాంత గిరిజనులకు ఐదు జిల్లాల్లో ప్రత్యేక ఐటిడిఏలను ఏర్పాటు చేస్తామని, బంజారా ఏజెన్సీ ఎరుకల మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతీ కార్పొరేషన్ 500 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న డిమాండ్లలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ హామీల సాధన కోసం కలిసి వచ్చే ఇతర గిరిజన సంఘాలను కలుపుకొని మే నెలలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధు, కున్సావత్ షణ్ముక్, భుక్యా శంకర్, ఇస్లావత్ భద్రు, లాకవత్ కుమార్, వాంకుడోత్ సురేష్, నునవత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షుడిగా సంగెం రమేష్ నియామకం



**చెన్నారావుపేట ఏప్రిల్ 23 (ప్రజావాణి)** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ నియమితులయ్యారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని వైస్సార్ భవన్‌లో రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్య అతిథిగా హాజరై, రమేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంగెం రమేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రజకుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు అంకితభావంతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, ఈస్ట్ కన్వీనర్ నార్ల గిరి కుమారస్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం,ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# పలాస జంట పట్టణాల్లో మెడి'కిల్' షాపులు మాదిరిగా ఉన్నాయి.?.

- మెడికల్ షాపు లే మినీ ఆసుపత్రులు ?
- డాక్టర్ సీటీ లేకుండా మందులు అమ్మేస్తున్నారు .
- అన్ని మందులు షాపుల్లో నే వైద్యము చేస్తున్నారు
- జాడ లేని డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు
- ముడుపులుతో మౌనము గా ఉన్న డ్రగ్ అండ్ అధికారులు













**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో నీ మెడికల్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఇక్కడ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఆసుపత్రులు కంటే మందులు షాపులు ఎక్కువగా ఉన్నాయి. చాలా మంది కి మందులు షాపులు ల్లో మందులు అమ్మేందుకు తగిన అనుమతులు లేకుండా మందులు అమ్మే వ్యాపారులు. సాగుతున్నాయి. మెజార్టీ మెడికల్ షాపుల్లో యాజమానులు వారే డాక్టర్లు మాదిరిగా వ్యవహ రాస్తున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముక్యంగా ఎమ్మార్పీ ధర కంటే అధికంగా ధరలు అమ్మకాలు చేస్తున్నారని ఇక్కడ బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ముక్యంగా మెడికల్ షాపుల్లో యాజమానులు మందులు అమ్మకాల్లో అవినీతి జరిగేందుకు ఆస్కారం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చాలా మెడికల్ షాపుల్లో నాసిరకం మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారూ . పెద్ద ఎత్తున నకిలీ, కాలం చెల్లిన మందులు వెలుగులోకి వస్తున్నాయి.. దీంతో పెద్ద కలకలం రేగింది- దుకాణాల్లో కానరాని నిబంధనలు,నాశిరకం మందుల విక్రయం,జిల్లాలో తనిఖీలు అంతంత మాత్రమే వేధిస్తున్న డ్రగ్స్ సిబ్బంది కొరత ఉందన్న సాకుతో పెద్ద ఎత్తున మోసము జరుగుతుంది.. ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని న్యాయము జరిగేలా చూడాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే- జనరిక్ షాపుల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకొంది.. పెద్ద ఎత్తున నకిలీ, కాలం చెల్లిన మందులు వెలుగులోకి వచ్చాయి. దీంతో పెద్ద కలకలం రేగింది. కొద్దిరోజుల పాటు వీటి విషయంలో కట్టడి జరిగింది. కానీ, ఇప్పుడు షరా మామ్మూలే అన్నట్టు పరిస్థితి మారింది. ఎప్పుడో అత్యవసర సమయాలు, అనుకోని ఘటనలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు మందుల దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. కానీ, అటు తరువాత అటువైపు చూసేవారు కరువవుతున్నారు. దీంతో నాసిరకం, నాణ్యత లేని, కాలం చెల్లిన మందులు వినియోగంలోకి వస్తున్నాయి. ప్రజారోగ్యం పై విపరీతంగా ప్రభావం చూపుతున్నాయి.

ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని నిజాలను వెలుగులోకి తేవాలని వినియాయగ దారులు పేర్కొంటున్నారు..

# అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

- ఏరియా జీఎం రాధాకృష్ణ ఆధ్వర్యంలో




**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 23:**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఏరియా పర్సనల్ విభాగం, గనుల సంక్షేమ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక జిఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఏరియా డీ.జీ.ఎం (పర్సనల్) సి.హెచ్.అశోక్, ఏరియాలోని అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఉద్యోగుల వ్యక్తిగత, పని సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పర్సనల్ విభాగం ఫైళ్లను వేగవంతం చేయాలని జీ.ఎం ఆదేశించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అందే వైద్య సదుపాయాలు, ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు, టెర్మినల్ బెనిఫిట్స్ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా డీ.జీ.ఎం (పర్సనల్) అశోక్ మాట్లాడుతూ జీఎం ఆదేశాల మేరకు పర్సనల్ విభాగం ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీజీఎం ఐఈడి కిరణ్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, మందమర్రి ఏరియాలోని వివిధ గనుల సంక్షేమ అధికారులు, పర్సనల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి మీటింగ్ కు హాజరైన కౌన్సిలర్ పిల్లలతో ముచ్చటించిన ఊర్మిళ దుర్గేష్







**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 23 అందోల్ జోగిపేట్ :**ఈరోజు జోగిపేటలోని అంగన్వాడి రెండు సెంటర్ల పిల్లలను ఒకే దగ్గర మీటింగ్ పెట్టడం జరిగింది. అక్కడ ముఖ్య అతిథులు 14వ వార్డు కౌన్సిలర్ ఊర్మిల దుర్గేష్ ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది రెండు అంగన్వాడీ స్కూల్ టీచర్లు డి. సావిత్రి, ఏ.చంద్రకళ పిల్లలను ఒకే పాఠశాలలో మూడు సంవత్సరాల నుండి అంగన్వాడి కేంద్రంలో చదివినటువంటి రెండు సెంటర్ల పిల్లలను ఒకే దగ్గర మీటింగ్ పెట్టడం జరిగింది. అందులో భాగంగా మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి స్కూల్లో పిల్లలకు అ ఆ లు, ఏ బి సి డి లు, బొమ్మలు కొన్ని చిలకల పేర్లు ఆటపాటలతో బొమ్మలు ఇవన్నీ బొమ్మల పేర్లు చెప్పడం జరిగింది. అంగన్వాడి ఆ పిల్లలకు ఆటపాటలతోటి మరియు అక్షరాభ్యాసం చెప్పడం ఇప్పుడు ఈ పిల్లలను ఒకటవ తరగతి నుండి కొంత మంది పిల్లలను పై చదువుల నిమిత్తం సి.పి.ఎస్ స్కూల్లో చేర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రానికి సంబంధించి ఆయమ్మలు మరియు పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ముల్కనూర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం






**చిగురుమామిడి, ఏప్రిల్ 23 (మన ప్రజావాణి ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు బి. శారద మరియు ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య హాజరై, విద్యార్థులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోజంతా తగినంత నీరు త్రాగడం, కొబ్బరి బొండాలు, నిమ్మరసం వంటి సహజ పానీయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెరుగు అన్నం, కరబూజ, దోసకాయ వంటి తేలికపాటి, చల్లని ఆహారం తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 11 గంటల నుండి 4 గంటల వరకు బయట ఆడుకోవడం తగ్గించాలని, బయటికి వెళ్లేటప్పుడు టోపీ లేదా గొడుగు ఉపయోగించాలని సూచించారు. కాటన్ దుస్తులు ధరించడం, రోజుకు ఒకటి లేదా రెండు సార్లు స్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. ఐస్‌క్రీమ్, కోల్డ్ డ్రింక్స్ వంటి జంక్ ఫుడ్‌ను తగ్గించి, ఇంట్లో తయారు చేసిన ఆహారం తీసుకోవాలని, సరైన విశ్రాంతి తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతులకు వెళ్లే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పైడిపల్లి స్వర్ణలత, ఉపాధ్యాయులు భవాని, అనిత, రమ్య, మమత, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముల్కనూర్ అంగన్వాడీ కేంద్రంలో దొబ్బల మావురవ్వ ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్‌ను గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య ప్రారంభించారు. ఈ ప్యూరిఫైయర్ ద్వారా చిన్నారులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యాన్ని తెలిపారు.

## 'ప్రేమ పేరుతో మోసం'.. ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి దీక్ష...

- ప్రియుడు భయభ్రాంతులకు గురి



**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 23):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బొల్లెరుగూడెంలో ప్రేమ వ్యవహారం ఘర్షణాత్మక మలుపు తిరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ప్రియుడు ఇంటి ముందే టెంట్ వేసి కుటుంబ సభ్యులతో కలిసి ప్రియురాలు దీక్ష చేపట్టడం స్థానికంగా సంచలనం రేపుతోంది. ఆరు సంవత్సరాలుగా ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి, శారీరకంగా, ఆర్థికంగా వాడుకున్నాడని ప్రియురాలు షన్విత తీవ్ర ఆరోపణలు చేసింది. పెళ్లి పేరుతో నమ్మించి చివరికి చేతులు దులిపేసుకున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని, ప్రియుడు ఇంటి ముందు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ప్రియుడు రావురి శ్రీరామ్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం రావడంతో ఘటన మరింత వేడెక్కింది. అయితే ఈ ఆరోపణలను పూర్తిగా ఖండించిన ప్రియురాలి కుటుంబం. అవి నిద్ర మాత్రలు కావని, కేవలం పారాసెటమాల్ మాత్రలు తీసుకుని డ్రామా చేస్తున్నాడని మండిపడ్డారు. ఇరు వర్గాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు హద్దులు దాటడంతో, ఆ ఏరియాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం పోలీస్ స్టేషన్ వరకు చేరడంతో ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టగా, ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రేమ వ్యవహారం ఇంతటి వివాదంగా మారడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అసలు నిజనిజాలు పోలీసుల దర్యాప్తుతోనే వెలుగులోకి రానుంది.

# డీఎంహెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్ --

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 23** జీత బిల్లుల ప్రాసెసింగ్‌కు నగదు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (DMHO) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.డి. అజీమ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీ ఓ. రాము లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్ల జీతాలను IFMS పోర్టల్‌లో ప్రాసెస్ చేయడానికి సంబంధిత అధికారులచే నగదు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ నిర్వహించగా, సూపరింటెండెంట్ ఎం.డి. అజీమ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఓ. రాము జీత బిల్లులు సిద్ధం చేయడం, ప్రాసెస్ చేయడం సమయంలో అక్రమాలు, అధికార దుర్వినియోగం చేసినట్లు తేలినట్లు పేర్కొన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి నగదు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఆరోపణలను గంభీరంగా పరిగణించిన కలెక్టర్, ఇద్దరిని తక్షణమే సస్పెండ్ చేసినట్లు తెలిపారు

# సీతారాంపూర్ లో పోషణ పక్షం ముగింపు వేడుకలు



మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి): చిగురుమామిడి మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న 'పోషణ పక్షం' కార్యక్రమం గురువారం రోజున ముగిసింది. ఈ ముగింపు వేడుకలు స్థానిక అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ సర్పంచ్ గోగురి లక్ష్మి మురహరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోగురి లక్ష్మి మురహరి రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తారని, ముఖ్యంగా గర్భిణీలు మరియు బాలింతలు పోషకాహారంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఖరీదైన ఆహార పదార్థాలకన్నా, స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాల ద్వారా తక్కువ ఖర్చుతోనే సమృద్ధిగా పోషకాలను పొందవచ్చని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత సమస్యను నివారించేందుకు ఐరన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం అత్యవసరమని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో చిన్నారులు మొబైల్ ఫోన్లకు అలవాటు పడుతున్నారని, ఇది వారి శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలలో మంచి అలవాట్లు, క్రమశిక్షణ పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత, మహిళా సాధికారిక కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ కవిత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాదెండ్ల భాస్కర్‌కు ఘన నివాళి



మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 23 ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నాయకులు నాదెండ్ల భాస్కర్ గారి భౌతిక కాయానికి పలువురు ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. జనసేన పార్టీ గ్రాజ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారి తండ్రి అయిన భాస్కర్ గారి మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన స్వగృహం వద్ద ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ గారితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ గారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్), నియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్, తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతుల సాయినాథ్, పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బెజవాడ దినేష్, రొంపిచర్ల మండల ూవీజ డైరెక్టర్ రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలతో ఒక ముఖ్యమైన అవగాహన సమావేశాన్ని నిర్వహించినఎస్సై డి. సుధాకర్





రేగొండ, ఏప్రిల్ 23 (ప్రజావాణి):-ఈరోజు రేగొండ మండలం కనపర్తి గ్రామంలో రేగొండ ఎస్సై డి. సుధాకర్ గ్రామ ప్రజలతో ఒక ముఖ్యమైన అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులకు సమానంగా పనిచేస్తుందని, గ్రామంలో జరిగే నేరాలను నివారించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామంలో భద్రతను పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్పందించిన గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈరోజే రూ. 20,000 నగదును సేకరించారు. త్వరలో మిగిలిన మొత్తాన్ని కూడా సేకరించి గ్రామంలోని నాలుగు దిక్కుల్లో మొత్తం పది సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు నిర్ణయించారు. గ్రామ ప్రజల ఈ చొరవను ఎస్సై గారు అభినందించారు మరియు భద్రత కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఏడీఏ బాబు నాయక్
- గ్రామ సర్పంచి మాసంపల్లి రాజు





రాయపోల్ ఏప్రిల్ 23 (ప్రజావాణి)రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని విక్రయించి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని మండల స్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ బాబు నాయక్, గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రారంభించారు, మండలంలోని వివిధ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల సర్పంచులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ బాబు నాయక్ సర్పంచ్ మాసంపల్లి రాజు ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులు తమ వారి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మద్దతు ధర అందించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389 లు కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369లు మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, మండల సమైక్య కార్యదర్శి సౌందర్య,ఇంచార్జ్ ఎంపీఓ గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి,ఉప సర్పంచ్ హనుమంతు రాజు, వార్డు సభ్యులు మాసంపల్లి యాదగిరి, రాములు,హమాలి కార్మికులు బ్యాగరీ స్వామి, మల్లేశం అర్జున్,రైతులు తదితరులు, గ్రామ సంఘం లీడర్లు లక్ష్మి, స్వరూప, వివో ఏ నరసింహులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం: కంది తిరుపతిరెడ్డి

- కొండాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





చిగురుమామిడి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న మహోన్నత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టపడి పండించిన పంటను దళారుల వద్ద కాకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మహిళా సంఘం సభ్యులు అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్, ఉల్లంపల్లి సర్పంచ్ అలువాల శంకర్, ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, సీసీ దెంచనోజు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సాంబారి బాబు, క్రాంతి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు బట్టు రమ్య, కార్యదర్శి కొండ రజిత, కోశాధికారి గుళ్ళ అనుష, వివోఏ బుర్ర ప్రేమలత, ఉషోదయ గ్రామ్యఖ్య సంఘం అధ్యక్షురాలు గుడాల రజిత, కార్యదర్శి అంతడుపుల రూప, కోశాధికారి పోతరవేని నాగమణి, వివోఏ తౌటు సుజాత, వార్డు సభ్యులు, నాయకులు, హమాలి సంఘం కార్మికులు, రైతులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వనపర్తి లో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి





మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి కొనియాడారు గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని స్థానిక భగీరథ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వేడుకలకు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐ డి ఓ సి ఆవరణలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు సైతం హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని కొనియాడారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారని అన్నారు. భగీరథ జయంతి సందర్భంగా సగరులకు శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని కొనియాడారు. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,మురళి సాగర్ 9వ వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు సాగర్ 19వ వార్డ్ కౌన్సిలర్, పల్లె సత్యనారాయణ సాగర్, పెద్ద నాగులు సగర, విష్ణు సాగర్, ఆర్కే రవి సాగర్, ప్రజా సంఘాల నాయకులు, సగర సంఘం నాయకులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- గ్రామంలో నూతన శోభను తీసుకొచ్చిన కళ్యాణ వేడుక
- ఘనంగా శ్రీ భక్తఆంజనేయ స్వామి చతుర్థ వార్షికోత్సవం
- మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలు
- సాయంత్రం ఊరేగింపు,పల్లకి సేవతో ముగిసిన ఉత్సవాలు
- బాజాబజంత్రీలతో స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలుపుస్తే మట్టెలు
- పిన్నింటిమౌనిక-రామారావుకోలాటి విజయ-నర్సింగరావు దంపతులు అందజేశారు







జమ్మికుంట ఏప్రిల్ 23 (ప్రజావాణి):జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి చతుర్థ వార్షిక ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున సీతారాముల కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాల నడుమ ఉత్సవమూర్తులను ఉదయాన్నే అలంకరించి అయ్యవార్లు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక మీదికితీసుకొచ్చారు. బాజా,బజంత్రీలతో స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు,పుస్తే మట్టెలు పిన్నింటి మౌనిక-రామారావు,కోలాటి విజయ-నర్సింగరావు దంపతులు అందజేశారు. కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం మహోత్సవం జరిగిందిమహా అన్నదానం ఏర్పాటుకళ్యాణం అనంతరం గ్రామ ప్రజలకు,భక్తులకు,హనుమాన్ దీక్షా పరులకు కోదాటి నిఖిత-వెంకటేశ్వర్ రావు,కొలాటి విజయ-నర్సింగారావు కుటుంబాలు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని భక్తుల సదుపాయాలపై సమీక్ష

- భక్తుల సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండాలి
- మెరుగైన సౌకర్యాలపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం
- భక్తుల సంతృప్తి మరింత పెరిగే విధంగా సౌకర్యాలను మెరుగుపరచాలి
- యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి





నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 23 (ప్రజావాణి )క్షేత్రాన్ని సందర్శించే భక్తులు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ సాయంకాలం ( 23.04.2026) కార్యనిర్వహణాధికారి సౌకర్యాల కల్పన పట్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం అన్ని శాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాల కల్పననే దేవస్థానం లక్ష్యమని అన్నారు. దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదవితరణ, ఉచిత ప్రసాదవితరణ, పారిశుద్ధ్య నిర్వహణ, శౌచాలయాల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై భక్తుల నుంచి 90శాతం సానుకూలత స్పందనే లక్ష్యంగా పనిచేయాలని అన్ని విభాగాలను అదేశించారు వేసవితీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా వుండేందుకు క్షేత్రపరిధిలో మరిన్నిచోట్ల చలువపందిర్లు, పైప్ పెండాల్స్ వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క సిబ్బంది కూడా భక్తులతో మమేకమై సౌకర్యాల కల్పనపట్ల శ్రద్ధవహించాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ముఖ్యంగా కౌంటర్లలో పనిచేసే సిబ్బంది భక్తులు అడిగే సమాచారాన్ని ఓపికతో తెలియజెప్పాలన్నారు. పెరుగుతున్న ఎండతీవ్రత కారణంగా భక్తులకు మంచినీటిని కల్పించేందుకు క్షేత్రపరిధిలోని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ చలి వేంద్రాలలో మంచినీటితో పాటు భక్తులకు ఉచితంగా మజ్జిగను కూడా అందించాలన్నారు. అన్నప్రసాదాలు మరింత రుచికరంగాను మరియు కాలాతీతం కాకుండా తయారు చేయించాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. భక్తుల నుంచి పూర్తిస్థాయి సంతృప్తి వచ్చేవిధంగా అధికారులందరు కూడా క్షేత్రస్థాయిలో ఆయా ఏర్పాట్లను నిరంతర పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను మెరుగుపరుస్తుండాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, సంపాదకులు, ప్రజాసంబంధాల అధికారి, అన్నివిభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# మ్యాక్స్‌వెల్ రికార్డ్ బ్రేక్ చేసిన వైభవ్



రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో రికార్డుల మీద రికార్డులను తన ఖాతాలో వేసుకుంటున్నాడు. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో 8 పరుగులకే పెవిలియన్ చేరినప్పటికీ వైభవ్ తన పేరిట పలు రికార్డులు లిఖించుకున్నాడు. అతడితోపాటు జట్టు స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఓ అరుదైన ఘనత అందుకున్నాడు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్‌కు ఘనమైన ఆరంభం దక్కలేదు. జైస్వాల్ వేగంగా ఆడినా, లీగ్‌లో తొలిసారి వైభవ్ ఇబ్బంది పడ్డాడు. 11 బంతులు ఎదుర్కొని కేవలం 8 పరుగులే చేశాడు. అతడిని మెహ్సిన్ ఖాన్ పెవిలియన్‌కు చేర్చాడు. అయితే 2 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్దే వైభవ్ సూపర్ రికార్డు సాధించాడు. గతేడాది ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఈ చిచ్చరపిడుగు 500 పరుగుల మైలురాయి అందుకున్నాడు. అతడు కేవలం 237 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ఈ మైల్‌స్టోన్ సాధించిన బ్యాటర్‌గా అరుదైన ఘతన సాధించాడు. ఈ క్రమంలోనే స్టార్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ రికార్డ్‌ను వైభవ్ బద్దలుకొట్టాడు. 500 పరుగులు పూర్తి చేసేందుకు మ్యాక్స్‌వెల్ 260 బంతులు తీసుకున్నాడు. ఈ మ్యాచ్ ఆడిన నాటికి వైభవ్ వయసు 15ఏళ్ల 26 రోజులు. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో 500 రన్స్ పూర్తి చేసుకున్న అత్యంత పిన్న వయస్కుడిగానూ వైభవ్ రికార్డు కొట్టాడు. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఎయిడెన్ మార్‌క్రమ్ సహా, మయంక్ యాదవ్, మోహ్సిన్ ఖాన్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. మొత్తం నాలుగు ఓవర్ల కోటాలో ఒక మెయిడెన్ సహా 20 రన్స్ ఇచ్చి 3 వికెట్లు దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. ఇదివరకు యుజ్వేంద్ర చాహల్ (66 వికెట్లు) పేరిట ఈ రికార్డు ఉంది. తాజాగా ఆర్చర్ ఆ రికార్డ్‌ను అధిగమించాడు.

# 2028 ఒలింపిక్స్‌లో అధికారికంగా క్రికెట్

ప్రపంచంలో రెండో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ, ఒలింపిక్ వేదికపై కనిపించి దశాబ్దాలు దాటిపోయింది. చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. సరిగా 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల్లో మళ్లీ మెరవబోతోంది. 2023 అక్టోబర్‌లో ముంబైలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ 2028 నిర్వాహకులు క్రికెట్ పోటీల కోసం దక్షిణ కాలిఫోర్నియాలోని పామోనాలో ఉన్న ఫెయిర్ గ్రౌండ్స్‌ను వేదికగా ఎంపిక చేశారు. ఈ చారిత్రక మైదానంలో బుధవారం నాడు స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ స్టేడియం సుమారు పదివేల కంటే ఎక్కువ మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యంతో నిర్మించబోతున్నారు. అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన ఈ ప్రీమియర్ క్రికెట్ స్టేడియం పురుషుల, మహిళల పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నిర్మాణ పనుల ప్రారంభాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఒక మైలురాయిగా అభివర్ణించింది. ఒలింపిక్ చరిత్రలో తొలిసారిగా ఒక క్రీడ మ్యాచ్ సమయాలను భారతీయ ప్రామాణిక సమయానికి అనుగుణంగా రూపొందించడం విశేషం. భారత ఉపఖండంలోని వంద కోట్లకు పైగా ఉన్న క్రికెట్ అభిమానులను ఆకర్షించేందుకు నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ స్థానిక కాలమానం ప్రకారం మ్యాచ్‌లు ఉదయం 9 గంటలకు, సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రారంభమవుతాయి. ఇది భారత కాలమాన ప్రకారం



వరుసగా రాత్రి 9.30 గంటలకు, ఉదయం 7 గంటలకు అవుతుంది. ఈ సమయాలు భారత టీవీ ప్రేక్షకులకు, డిజిటల్ వీక్షకులకు అత్యంత అనుకూలమైనవి. సాధారణంగా ఒలింపిక్స్ క్రీడల్లో కాంస్య పతక పోరు ముగిసిన తర్వాతే స్వర్ణ పతక పోరు జరుగుతుంది. కానీ క్రికెట్ విషయంలో ఈ సంప్రదాయాన్ని పక్కన పెట్టి, స్వర్ణ పతక మ్యాచ్‌ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య నిర్వహించాలని నిర్ణయించారు. ఇది భారత్ ప్రైమ్‌కు సరిగా సరిపోతుంది. భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుందని నమ్మకంతోనే వీక్షకుల సంఖ్యను పెంచుకోవడానికి నిర్వాహకులు ఈ మార్పులు చేసినట్టు తెలుస్తోంది. నా28 ఒలింపిక్స్‌లో క్రికెట్ అత్యంత వేగవంతమైన టీ 20 ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. పురుషుల, మహిళల విభాగాల్లో చెరో ఆరు జట్లు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటాయి క్రికెట్ ఒలింపిక్స్‌లో చేర్చడం ద్వారా కొత్త దేశాలకు ఈ క్రీడను విస్తరించవచ్చని ఐసీసీ భావిస్తోంది. ఇప్పటికే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో టీ20 ఫార్మాట్ విజయవంతమైంది. ఐసీసీ ఛైర్మన్ జైషా ఈ పరిణామాలపై సంతోషం వ్యక్తం చేశారు. వేదికల ప్రకటన అనేది ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనానికి పడిన తొలి అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఐఓసీతో కలిసి క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒలింపిక్ ఉద్యమంలో భాగం కావడం వల్ల క్రికెట్‌కు వివిధ దేశాల ప్రభుత్వాల నుంచి మరింత నిధులు , మద్ధతు లభిస్తుందని ఐసీసీ పేర్కొంది. అమెరికా క్రీడా అభిమానులు హోమ్ రన్‌లు, లాంగ్ బాల్స్‌ను ఇష్టపడతారని, క్రికెట్‌లో ఇవి పుష్కలంగా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒలింపిక్స్ ద్వారా అమెరికన్లకు క్రికెట్ పట్ల ఆసక్తి పెరుగుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. నా28లో క్రికెట్‌తోపాటు బేస్ బాల్/ సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్, స్క్వాష్ వంటి క్రీడలు కూడా కొత్తగా చేరాయి. భారత్ , ఉపఖండం కోసం మీడియా హక్కుల విక్రయం విషయంలో నిర్వాహకులు మూడు రకాల ప్యాకేజీలు సిద్ధం చేశారు. మల్టీప్లాట్‌ఫామ్, టీవీ ఓన్లీ, డిజిటల్ ఓన్లీ. దీని ద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# ధోనీ వల్లే స్టేడియాలు పసుపు మయం

**- చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్**



దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ వల్లే తాము ఎక్కడికి వెళ్లినా స్టేడియాలు పసుపు మయం అవుతున్నాయని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అన్నాడు. దురదృష్టవశాత్తు ఆయన ఆడటం లేదని, కానీ ఈ క్రేజ్ సృష్టికర్త ధోనీనే అని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సీఎస్‌కే టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన రుతురాజ్ గైక్వాడ్‌ను ముంబైలో సీఎస్‌కే క్రేజ్ గురించి హోస్ట్ ప్రశ్నించాడు. ధోనీ వల్లే ఈ క్రేజ్ అని గైక్వాడ్ బదులిచ్చాడు. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకోవాలనుకున్నామని గైక్వాడ్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. కానీ ఇది 50-50 నిర్ణయమే. పిచ్ బాగుంది. వాంఖడేలో ముందుగా బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా మెరుగైన ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. కాబట్టి మొదట బ్యాటింగ్ చేసినా సరే అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం కీలకం. మేం మెరుగైన ప్రదర్శనే చేస్తున్నాం. కానీ కీలక సమయాల్లో అవకాశాలను చేజార్చుకుంటున్నాం.గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో కూడా మంచి ఆరంభం లభించింది.

# ఈ అవార్డు గుజరాత్ మంత్రికి అంకితమిస్తున్నా- రవీంద్ర జడేజా



లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ భళా అనిపించింది. బ్యాటుతో తడబడ్డా బంతితో రాణించిన రాజస్థాన్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అయితే ఈ అవార్డును అతడు 'గుజరాత్ విద్యాశాఖ మంత్రి'కి అంకితం ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం అవార్డ్ ప్రజెంటేషన్‌లో జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. జట్టు విజయంలో కీలకంగా మారినందుకు సంతోషంగా ఉందని చెప్పాడు. 'మ్యాచ్ గెలిపించినందుకు హ్యాపీగా ఉంది. అయితే అవార్డును నేను గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి డెడికేట్ చేస్తున్నా. ఎందుకంటే నేను ఇవాళ అద్భుతమైన ప్రదర్శన చేస్తానని ఆమె నిన్ననే నాతో చెప్పింది. ఆమెకు థాంక్స్' అని జడ్డూ పేర్కొన్నాడు. కాగా, ఆ మంత్రి ఎవరో కాదు జడేజా సతీమణి రివాబా జడేజానే!సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం జడేజాకు ఇది 17వసారి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ తరపున కాకుండా ఇతర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అవార్డు దక్కించుకోవడం మాత్రం ఇదే తొలిసారి. సీఎస్కేకు కాకుండా జడేజా ఇతర ఆయా జట్ల (రాజస్థాన్, కొచ్చి టస్కర్స్ కేరళ, గుజరాత్ లయన్స్)కు 75 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇక చెన్నై తరపున 186 మ్యాచ్‌ల్లో బరిలోకి దిగగా అందులో 16 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. లఖ్‌నవూతో మ్యాచ్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అంతగా సహకరించలేదు. టాపార్డర్ విఫలమైన వేళ జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలబడి స్కోర్ బోర్డును నడిపించాడు. 29 బంతులు ఆడిన జడ్డూ 43 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.



# వాంఖడేలో శతకంతో గర్జించిన శాంసన్ ..

**- ముంబై ముందు భారీ లక్ష్యం..!**

వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్ (101 నాటౌట్) ఐపీఎల్‌లో దంచేస్తున్నాడు. వరసగా రెండో సెంచరీతో చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ స్కోరందించాడు. వాంఖడే స్టేడియంలో టాపార్డర్ విఫలమైనా.. పట్టుదలగా ఆడిన శాంసన్ ముంబై బౌలర్లకు చుక్కలు చూపించాడు. స్పిన్నర్ గజన్‌ఫర్(2-25), అశ్వనీ కుమార్(2-37) రెండేసి వికెట్లు తీసినా జోరు తగ్గించని సంజూ డెత్ ఓవర్లలో రెచ్చిపోయాడు. క్రిష్ భగత్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లతో శతకం అందుకోవడంతో పాటు చెన్నై స్కోర్ రెండొందలు దాటించాడు.టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. హార్దిక్ వేసిన రెండో ఓవర్లో రుతురాజ్ గైక్వాడ్(22) గట్టిగానే అరుసుకున్నాడు. రెండు ఫోర్లు, సిక్సర్‌తో దడ పుట్టించాడు. మరో ఎండ్‌లో సంజూ శాంసన్(101 నాటౌట్ : 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు) సైతం ఉతికేసినా.. ఫామ్ అందుకున్నట్టే కనిపించిన గైక్వాడ్.. గజన్‌ఫర్(2-25) బౌలింగ్‌లో సిక్సర్ కొట్టబోయి తిలక్ వర్మకు దొరికాడు. దాంతో, 32 వద్ద చెన్నై తొలి వికెట్ పడింది. అనంతరం శాంట్నర్ ఓవర్లో వరసగా రెండు ఫోర్లు బాదిన సర్ఫరాజ్ ఖాన్ (15) అనూహ్యంగా నాలుగో బంతికి బౌల్డయ్యాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే(5)ను గజన్‌ఫర్ బౌల్డ్ చేసి రెండో వికెట్ సాధించాడు.

# మూడో టీ20లోనూ భారత మహిళల జట్టు వరుసగా ఓటమి

సౌతాఫ్రికా పర్యటనలో భారత మహిళల జట్టు వరుసగా మూడో టీ20లోనూ ఓటమిపాలైంది. జొహెన్నస్‌బర్గ్ వేదికగా ఆతిథ్య సౌతాఫ్రికాతో తాజాగా జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఓడిపోయింది. టీమ్ఇండియా నిర్దేశించిన 193 పరుగుల భారీ టార్గెట్‌ను సఫారీ జట్టు కేవలం 1 వికెటే కోల్పోయి 16.3 ఓవర్లలోనే ఛేధించడం విశేషం. కెప్టెన్ లారా వోల్వార్ట్ (115 పరుగులు, 53 బంతుల్లో) సూపర్ సెంచరీతో అదరగొట్టగా, సున్ లస్ (64లి పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. దీంతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. భారత్ బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మాత్రమే వికెట్ తీయగలిగింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 192 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (64 పరుగులు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. స్మృతి మంధాన (37 పరుగులు) ఫర్వాలేదనిపించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, నదైన్ డి క్లర్క్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, తాజా విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను సౌతాఫ్రికా 3-0తో దక్కించుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్ఇండియా ఓడింది. ఇరుజట్ల మధ్య నామమాత్రపు నాలుగో టీ20 మ్యాచ్ ఏప్రిల్ 25న జరగాల్సి ఉంది. వాస్తవానికి ఈ పర్యటనలో భారత్ గత రెండు మ్యాచ్‌ల్లో



కంటే ఈసారి బ్యాటింగ్‌లో మెరుగ్గా రాణించింది. సిరీస్ దక్కించుకోవాలంటే కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు మంధాన- షఫాలీ మంచి ఆరంభం ఇచ్చారు. వన్‌డౌన్‌లో జెమీమా రోడ్రిగ్స్ (0) విఫలమైనా, కెప్టెన్ హర్మన్ చెలరేగింది. ఓపెనర్లు ఇచ్చిన శుభారంభాన్ని కొనసాగిస్తూ జోరును ప్రదర్శించింది. 173.68 స్ట్రైక్ రేట్‌తో 66 రన్స్ చేసింది. చివర్లో రిచా ఘోష్ (18లి) కూడా బాగా ఆడింది. దీంతో భారత్ భారీ స్కోర్ చేసింది. ఇంతటీ స్కోర్ చేయడంతో టీమ్ఇండియా గెలుస్తుందని అనుకున్నారంతా. కానీ సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభం అయ్యాక అంచనాలు తారుమారయ్యాయి. ఓపెనర్లు వోల్వార్ట్, లుస్ రెచ్చిపోయారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ క్రమంలోనే వోల్వార్ట్ సెంచరీ, లుస్ హాఫ్ సెంచరీలు సాధించారు. వీళ్లు విధ్వంసం సృష్టించడంతో చాలా ముందే భారత్ ఓటమి ఖరారైంది. 15.3 ఓవర్ వద్ద ఎట్టకేలకు భారత్ తొలి వికెట్ తీసింది. సెంచరీ సాధించిన వోల్వార్ట్‌ను శ్రేయంక ఔట్ చేసింది. అప్పటికి సౌతాఫ్రికా స్కోర్ 183. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగనుంది. గతేడాది వన్డే ప్రపంచకప్ నెగ్గిన ఉత్సాహంలో భారత్ ఈ టోర్నీలో అడుగుపెట్టనుంది. టైటిల్ ఫేవరెట్‌గా దిగనున్న టీమ్ఇండియాకు ఆ టోర్నీ ముందు ఇలాంటి సిరీస్ ఆందోళన కలిగిస్తుంది. ఈ పర్యటనలో ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడగా, మూడింట్లోనూ భారత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడు 193 పరుగుల భారీ లక్ష్యాన్ని సైతం కాపాడుకోలేదు. కనీసం గట్టి పోటీ కూడా ఇవ్వలేదు. దీంతో వరల్డ్‌కప్ ముంగిట ఇలా అయితే ఎలా అంటూ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు!

శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 | మన ప్రజావాణి తెలుగు డైలీ | 12

# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం

## భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు




బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

------

# ఎమ్మెస్ రాజు

## దర్శకత్వంలో 'అగధ'... మరో కీలక పాత్ర పరిచయం




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎమ్మెస్ రాజు డైరెక్షన్ లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేశారు. ఇందులో 'సింహా' అనే ముఖ్య పాత్రలో నటుడు శ్రవణ్ రెడ్డి నటిస్తుండగా, ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

ఈ పోస్టర్‌లో శ్రవణ్ రెడ్డి చీకటి నడుమ చేతిలో కాగడా పట్టుకుని ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతని చుట్టూ ఉన్న వాతావరణం, చూపుల్లోని తీవ్రత చూస్తుంటే.. రహస్యాన్ని ఛేదించే ప్రమాదకరమైన ప్రయాణంలో ఉన్న వ్యక్తిగా అతని పాత్ర ఉండబోతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎమ్మెస్ రాజు తన 'డర్టీ హరి' చిత్రంతో శ్రవణ్ రెడ్డిని తెలుగు తెరకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'మహాదేవి' పాత్రలో కామాక్షి భాస్కర్ల నటిస్తున్నారు. ఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. 85 రోజుల షూటింగ్, భారీ సెట్ వర్క్, 45 నిమిషాల నిడివి గల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని దర్శకుడు ఎమ్మెస్ రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది.



# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్

కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷-లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.



# రాకా మూవీలో దీపికదే కీ రోల్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.

# నేను నోరు తెరిస్తే అంతే సంగతులు

## గీతామాధురి యూట్యూబ్ ఇంటర్వ్యూ



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు' అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే? ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

---------

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com